# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 282 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 31 మే 2024 | పేజీలు : 12 | వెల: 2/-


## ఏడో విడత పోలింగ్‌కు ముగిసిన ప్రచారం...

**వారణాసిలో తుది విడతలో పోలింగ్**

**చివరి విడతలో 8 రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో పోలింగ్**

**జూన్ 1వ తేదీన పోలింగ్**


**తుది విడతలోనే వారణాసి, మండి, గోరక్‌పూర్ నియోజకవర్గాలకు పోలింగ్**




**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏడోదైన చివరి విడత లోక్ సభ ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. చివరి విడతలో 8 రాష్ట్రాలలోని 57 లోక్ సభ నియోజకవర్గాల్లో జూన్ 1న పోలింగ్ జరగనుంది. బీహార్ (8), హిమాచల్ ప్రదేశ్ (4), ఝూర?ండ్ (3), ఒడిశా (6), పంజాబ్ (13), ఉత్తర ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (9) రాష్ట్రాలలో పోలింగ్ జరగనుంది. చండీగఢ్‌లోనూ పోలింగ్ జరగనుంది. చివరి విడతలో పలు కీలక నియోజకవర్గాలు ఉన్నాయి. వారణాసి నుంచి ప్రధాని మోదీ, మండి నుంచి బీజేపీ అభ్యర్థిగా కంగనా రనౌత్, హామీపూర్ నుంచి కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, గోరక్‌పూర్ నుంచి నటుడు రవికిషన్, డైమండ్ హార్బర్ నుంచి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పోటీలో ఉన్నారు.

## ఏపీలో ఏ పార్టీ గెలవబోతోందో చెప్పేసిన పంచాంగ కర్తలు



### సీట్లతో సహా తేల్చేశారు..

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో ఇప్పుడు బీపీ మిషన్స్ ఎక్కువగా అమ్ముడవుతున్నాయ్ అట. ఎందుకంటారా..? ఎన్నికల ఫలితాలకు ఇంకా నాలుగు రోజులే టైం ఉంది. దీంతో నేతలతో పాటు కార్యకర్తల బీపీ రైజ్ అవుతుంది. ఏ ఇద్దరు కలిసినా ఈ టాపికే డిస్కషన్. మా వాళ్లు గెలుస్తారంటే.. మా వాళ్లు గెలుస్తారని ఒకరికి ఒకరు ఛాలెంజులు విసురుకుంటున్నారు. ఏపీలో ఏ పార్టీ గెలవబోతుందో చెప్పేసిన పంచాంగకర్తలు.. సీట్లతో సహా తేల్చేశారు ఎన్నికల ఫలితాలపై కోనసీమలో పంచాంగ కర్తల విశ్లేషణలు ఆసక్తి రేపుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ కంటే తాము ముందే చెబుతున్నామని.. తమకు ప్రిడిక్షన్ విషయంలో చాలా క్రెడిబులిటీ ఉందని చాలామంది చెబుతున్నారు.

ఏపీకి ఎవరు ముఖ్యమంత్రి అవుతారో తేల్చి

వివరాలు 2లో..

## ప్రజా దీవెనలతో మళ్లీ మా ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది

**గతేడాది ఇదే రోజున అధికారంలోకి వచ్చిన వైసీపీ**

**ప్రతి ఒక్కరికీ మంచి చేశామని సీఎం జగన్ వెల్లడి**

**రాబోయే రోజుల్లోనూ ఇదే మంచి కొనసాగిస్తామని స్పష్టీకరణ**




గత ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వైసీపీ ఇదే రోజున (మే 30) ఏపీలో అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సీఎం జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. దేవుడి దయ, ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల కిందట ఇదే రోజున తమ పార్టీ అధికారంలోకి

వివరాలు 2లో..

## మద్యం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పిటిషన్లపై విచారణ వాయిదా

**కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్లను విచారణకు స్వీకరించిన రౌస్ అవెన్యూ కోర్టు**

**జూన్ 1వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్లపై విచారణ**

**బెయిల్ పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి ఆదేశం**

ఢిల్లీ మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించింది. అనంతరం విచారణను జూన్ 1వ తేదీకి వాయిదా వేసింది. ఆరోజు మధ్యాహ్నం రెండు గంటలకు కేజ్రీవాల్ సాధారణ, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై కోర్టు విచారణ జరపనుంది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశించింది. అందుకు



సమయం కావాలని ఈడీ తరఫు న్యాయవాది అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు అన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల్లో అలజడి సృష్టిస్తే వెంటనే అరెస్ట్ చేస్తాం..

**ముఖేశ్ కుమార్ మీనా**

**ఏపీలో జూన్ 4న ఓట్ల లెక్కింపు**


**మచిలీపట్నంలో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏపీ సీఈవో**

**కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడి**

**అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ విషయం గమనించాలని స్పష్టీకరణ**

జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని, ఏపీ ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేశ్ కుమార్ మీనా రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలు భద్రపరిచిన

వివరాలు 2లో..




## చల్లని కబురు

**తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు**

**మండిపోతున్న ఎండలు... పలు ప్రాంతాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు**

**జూన్ 1న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ తదితర ప్రాంతాల్లో వర్షాలు**

**2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**



ఎండలు మండిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. జూన్ 1న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని

వివరాలు 2లో..

## పెరుగుతున్న బ్యాంకింగ్ మోసాలు...

### ఆర్బీఐ తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు

**2022-2023 ఆర్థిక సంవత్సరంలో 13,564 బ్యాంకింగ్ మోసాలు**


**2023-2024 ఆర్థిక సంవత్సరంలో 36,075 మోసాలు**

**2022-2023 ఆర్థిక సంవత్సరంలో నష్టపోయిన సొమ్ము రూ.26,127 కోట్లు**

**2023-2024 ఆర్థిక సంవత్సరంలో నష్టపోయిన సొమ్ము రూ.13,930 కోట్లు**

**వార్షిక నివేదిక విడుదల చేసిన రిజర్వ్ బ్యాంకు**

భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) తాజా నివేదికలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. దేశంలో బ్యాంకింగ్ మోసాలు అంతకంతకు పెరుగుతున్నాయని ఈ నివేదిక చెబుతోంది. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 13,564 బ్యాంకింగ్ మోసాలు నమోదైతే, 2023-2024 ఆర్థిక సంవత్సరంలో 36,075 బ్యాంకింగ్ మోసాలు నమోదయ్యాయి. అయితే, ఆశ్చర్యకరంగా, మోసాల్లో పోగొట్టుకున్న సొమ్ము మాత్రం తగ్గింది. 2022-23 సంవత్సరాల్లో జరిగిన బ్యాంకింగ్ మోసాల ద్వారా నష్టపోయిన సొమ్ము రూ. 26,127 కోట్లు కాగా... 2023-24 ఆర్థిక సంవత్సరంలో మోసాల్లో నష్టపోయిన సొమ్ము రూ. 13,930 కోట్లు అని ఆర్బీఐ వివరించింది. ఇక గత మూడేళ్లలో అత్యధిక మోసాలు




వివరాలు 2లో..

## నేడు పదవీ విరమణ...

## పోస్టింగ్ ఇవ్వాలంటూ నేడు సీఎస్‌ను కలిసిన ఏబీ వెంకటేశ్వరరావు

**శుక్రవారం నాడు పదవీవిరమణ చేయనున్న ఏబీ వెంకటేశ్వరావు**

**పోస్టింగ్ ఇవ్వాలంటూ నేడు హైకోర్టు ఆదేశాలు**

**వెంటనే క్యాట్ ఉత్తర్వులు, హైకోర్టు తీర్పు కాపీని సీఎస్ కు అందించిన ఏబీ**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండుసార్లు సస్పెన్షన్ కు గురైన మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు ఇవాళ ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. క్యాట్ ఉత్తర్వుల ప్రకారం ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్ ఇవ్వాలని, జీతభత్యాలు చెల్లించాలని హైకోర్టు ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఏబీ వెంకటేశ్వరరావు రేపు శుక్రవారం నాడు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ అంశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.



నేడు హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు రాష్ట్ర సీఎస్ జవహర్ రెడ్డిని కలిశారు. క్యాట్ ఉత్తర్వులు, తదుపరి హైకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని తనకు పోస్టింగ్ ఇవ్వాలని సీఎస్ ను కోరారు. ఏబీ వెంకటేశ్వరావు నుంచి క్యాట్ ఉత్తర్వులు, హైకోర్టు తీర్పు కాపీని అందుకున్న సీఎస్ జవహర్ రెడ్డి... తాను ఈ అంశాన్ని పరిశీలిస్తానని చెప్పారు.

# మండే" పేట

## రోహిణి నిప్పులుఅత్యధిక ఉష్ణోగ్రత నమోదు.వేడి గాలులు.ఉక్కపోతతల్లడిల్లుతున్న ప్రజలుచిన్నారులు వృద్ధులు జర జాగ్రత్త....



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-** రోహిణి కార్తె ప్రభావం చూపిస్తుంది. మండపేట మండిపోతుంది.గురువారం జిల్లా లోనే అత్యధికం గా 46 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అయింది.వేడి గాలులు వీస్తున్నాయి.విపరీతమైన ఉక్కపోత తో ప్రజలు ఇబ్బందులు వడ్డారు. చిన్నారులు,వృద్ధులు జాగ్రత్త గా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.మండపేటనిప్పుల కొలిమిలా మారిపోయింది. 46 డిగ్రీల మార్కును దాటింది. ఒక్క మండపేటే కాదు డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మొత్తం ఇదే పరిస్థితి. గత ఏడాది నమోదైన రికార్డులను బద్దలు కొడుతూ వేసవిలో ఎండ భగభగ మండిపోతోంది. ఈ వేడి వాతావరణానికి కారణం కాలుష్యం. తత్ఫలితంగా జరుగుతున్న వాతావరణ మార్పులని నిపుణులు చెబుతున్నారు. ఎండ తీవ్రత తో పట్టణం లోని అన్ని రోడ్ లు నిర్మానుష్యం గా మారాయి.

## ఉల్లాసంగా ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు,,




**ఏలేశ్వరం, మే 30, విశ్వం వాయిస్ న్యూస్,,**
ఏలేశ్వరంశాఖాగ్రంధాలయంలో గురువారం 16వరోజునిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులచే ఉదయం 8 :00 గం.ల నుండి 8:30 గం.ల వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది9:10గం.ల నుండి 10:00 గం.ల వరకుఉపాధ్యాయులు మజ్జి. నాగేశ్వరరావు మాస్టర్ ట్రైనర్ ప్రకృతి వ్యవసాయంతరగతులు నిర్వహించారు. విశ్రాంతి ఉపాధ్యాయులు, ఎ.బి.వి ప్రసాద్ 10.00నుండి 11.30 వరకు దేశభక్తి ఒడల.సత్యనారాయణఆధ్యర్యంలోనిర్వహించడం జరిగినది.

## కోడి గుడ్డుతో పరిపూర్ణ ఆరోగ్యం




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** తక్కువ ధరలో ఎక్కువ పోషకాలు లభించే ఏకైక ఆహారం గుడ్డు.. దీంట్లో ఎటువంటి సందేహం లేదని, దీని నుంచి ఎన్నో పోషక విలువలు లభిస్తున్నాయని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక సర్పవరం జంక్షన్ లో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు గుడ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ వెంకట్రావు, అడబాల రత్న ప్రసాద్, శిరీష, రేలంగి బాపిరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సివిల్స్ లో ర్యాంకు సాధించిన జస్వంత్ చంద్రను ఆదర్శంగా తీసుకోవాలి: చిక్కాల

### - 162వ ర్యాంక్ సాధించడం వెనుక కుటుంబం ప్రమేయం చాలా ఉంది: జస్వంత్ చంద్ర

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** సివిల్స్ విభాగంలో 162వ ర్యాంకు సాధించిన జీను శ్రీ జస్వంత్ చంద్రను ఆదర్శంగా తీసుకొని యువత విద్యా, ఉద్యోగ రంగంలో ఉన్నత స్థితికి చేరాలని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో 162వ ర్యాంకు సాధించి ఐపీఎస్ విభాగానికి ఎంపికైన చంద్రను సంఘం నేతలు గురువారం కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, అభినందన పురస్కారాన్ని అందించారు. జీను జశ్వంత్ చంద్ర మాట్లాడుతూ తాను ఐపీఎస్ ఎంపికలో తన కుటుంబం పాత్ర మరువలేనిదన్నారు. తన తండ్రి దూరమైనా ఆయన ఆశయం తీర్చానని చెప్పారు. యువతకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తానని పేర్కొన్నారు. సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ గతంలో గ్రూప్ వన్ పరీక్షకు ఎంపికైనప్పుడు జస్వంత్ చంద్రకు సన్మానం చేశామని ఆ సన్మానంతో ఇప్పుడు ఐపీఎస్ కు ఎంపికయ్యారని ఐఏఎస్ కూడా అందుకుని మరో సన్మానం అందుకోవాలని కోరారు. అనంతరం కాపు సద్భావన సంఘమునకు చెందిన నేతలు, జశ్వంత్ చంద్రకు పుష్పగుచ్ఛాలచ్చి శాలువను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీను శ్రీ జస్వంత్ చంద్ర తాతయ్య గొల్లపల్లి లక్ష్మణరావు, కాపు సద్భావన సంఘం గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర రావు, ఉపాధ్యక్షులు అడపా ప్రకాష్ నాయుడు, పి శేతు మాధవరావు, సలాది మూర్తి ,కనపర్తి నూకరాజు, గొల్లపల్లి లక్ష్మణరావు, అడ్డాల శ్రీలక్ష్మి, అడబాల సత్యనారాయణ , దామిశెట్టి శ్రీనివాస్, బిందాన సురేష్, కోన ఉమేష్ ,కొప్పిశెట్టి శ్రీను, బాజిబోయిన వెంకటేష్ నాయుడు, గుర్రాల సుజయ్, బైరెడ్డి రాజు, గుండు శ్రీనివాస్, వాసిరెడ్డి చిట్టిబాబు, చిక్కాల అబ్బు, తుమ్మలపల్లి వాసు, నిరంజన్ నాయుడు, దొడ్డిపట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుడే పుట్టిన బిడ్డకు అరుదైన వైద్యం

## 50 రోజులు వైద్య సేవలు అందించడంతో కోల్కొన్న శిశువు.. శిశు సంజీవిని ద్వారా అమ్మ కళ్ళలో ఆనందం...





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఏజెన్సీ లో అప్పుడే పుట్టిన బిడ్డ ప్రాణాప్రాయ స్థితిలో ఉండడంతో 50 రోజుల పాటు కార్పోరేట్ స్థాయిలో ఇక్కడి వైద్యులు వైద్య సిబ్బంది మెరుగైనవైద్య సేవలు అందించి ఆ తల్లి కల్లలో ఆనందం నింపారు.కూనవరం మండలం కోతులగుట్ట వద్ద ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నవజాత శిశు కేంద్రం (ఎస్ ఎన్ సీ యు)లో వరరామచంద్రాపురం మండలం బూరుగువాడ గ్రామానికి చెందిన కనుముల రాములమ్మ ఏప్రిల్ 9న 6వ నెల గర్భిణీ నొప్పులు వస్తునాయి అని హాస్పిటల్ కి రాగా మగబిడ్డను ప్రసావించడం జరిగింది. బిడ్డ పుట్టిన వెంటనే 6వ నెల ప్రసవం కారణంగా బిడ్డ బరువు సుమారు 1000 గ్రాములు మాత్రమే ఉన్నది. వెంటనే సూపరింటెండెంట్ కె. మహేష్ బాబు మరియు ఎస్.ఎన్.సి.యు వైద్య సిబ్బంది ఆ బిడ్డను ప్రాణాపాయ స్థితిని గుర్తించారు. నెలలు పూర్తిగా నిండక పోవడంతో తల్లి గర్భంలో పూర్తిగా అవయవాల ఎదుగుదల పూర్తిగా లేదని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం భద్రాచలం లేదా ఖమ్మం తరలించాల్సిన పరిస్థితి వుంటుందని వారికి తెలియపరచగా ఆ తల్లితండ్రుల ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం వల్ల వాళ్ళు వెళ్లడానికి నిరాకరిండం జరిగింది. దీంతో ఇక్కడే వైద్యం అందించేందుకు కూనవరం సీహెచ్ సీ సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు ఆ కేసును నిరంతర వైద్య పర్యవేక్షణలో స్.ఎన్.సి.యు నందు ఉన్న అత్యవసర మందులను వినియోగించి సుమారు 50 రోజుల వరకు ఇక్కడే వైద్యం అందించారు. కార్పొరేట్ స్థాయిలో అందించాల్సిన లక్షల ఖర్చు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వం ఎస్.ఎన్.సి.యు ద్వారా అందించి 1000 గ్రాములు ఉన్న బిడ్డను సుమారు గా 2 కేజీల బరువు పెరిగేలా వైద్య సేవలు అందజేసారు. శుక్రవారం నాడు వైద్యుల పర్యవేక్షణలో బిడ్డను తల్లికి అప్పచెప్పి ఇంటికి డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ ఎస్. ఎన్.సి.యు ద్వారా అందుతున్న సేవలను పర్యవేక్షించడానికి ఐటీ.డి.ఎ.నోడల్ ఆఫీసర్ పిఓ. డా.రమేష్ బాబు డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డా.పుల్లయ్య సందర్శించండం జరిగింది. ఈ బిడ్డకు అందుతున్న వైద్య సేవలను వారు పరిశీలించి సూపరింటెండెంట్ వైద్యాధికారులను , ఎస్ఎన్ సీయు సిబ్బందిని అభినందించారు. ఎస్.ఎన్.సి.యు ద్వారా అందిస్తున్న సేవలు,అందించిన నర్సుల సేవలు ఎంతో విలువైనవి అని ఇటువంటి సదుపాయాలు మా కూనవరం హాస్పిటల్ లో ఉండడం ఎంతో గర్వకారణం అని సూపరింటెండెంట్ గారు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో కూనవరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మహేష్ బాబు గైనకాలజిస్ట్ డా. పి. స్వేత చర్మ వాద్యుల నిపుణులు,డా. టీ. వీ. శేషిరెడ్డి , పీడియాట్రిషన్ డా.కార్తీక్, డా. సుభాష్ , డా.వివేక్ నాయక్, డా. తేజ , ఎస్ఎన్ సీయు హెడ్ నర్స్ బి. బొజ్జి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కిరాతక వైసీపీ అంతం బాబుతోనే సాధ్యం

### - ఎన్నికల కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు






**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్రంలో దుర్మార్గమైన, కిరాతక వైసీపీని ఢీకొనడం చంద్రబాబుతోనే సాధ్యమైందని కొద్దిరోజుల్లో రాక్షసపాలన నుంచి ప్రజలకు విముక్తి లభించబోందని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని అమలాపురం పార్టీ కార్యాలయంలో అమలాపురం పార్లమెంటు టీడీపీ కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ను, మండపేట నియోజకవర్గం టీడీపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావును వారి స్వగృహంలో టీడీపీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తో ఆయన విడివిడిగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు పడుతున్నా బాధలు, వైసీపీ అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి కోరుకుంటూన్నారన్నారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రజలు తమ మద్దతు ఇచ్చారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే నాయకుడు ఒక్క చంద్రబాబు నాయుడే అని పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయని, అమలాపురం ఎంపీగా గంటి హరీష్ మాధుర్ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని జోస్యం చెప్పారు. అలాగే మండపేట ఎమ్మెల్యేగా ఇప్పటికే మూడుసార్లు గెలుపొందిన వేగుళ్ల జోగేశ్వరరావు నాలుగవసారి కూడా విజయం సాధించడం ఖాయమని, ఆయనకు తప్పకుండా కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు క్యాబినెట్లో మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల వ్యతిరేకత, అరాచక పాలన కారణంగా సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో కచ్చితంగా కూటమిదే విజయం అని ఎన్నికల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. బిక్కిన సత్తిబాబు, కొప్పిశెట్టి నాగబాబు, కొప్పిశెట్టి సాయి, దమ్ము నూకరాజు, మల్లంపల్లి నారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# 17 వలయాల ఓట్ల లెక్కింపుతో "ప్రత్తిపాడు" ఫలితం షురూ

## కాకినాడ జేఎన్టీయూలో జూన్ 4న ఓట్ల లెక్కింపు- ఓట్ల లెక్కింపునకు 18 టేబుళ్లు ఏర్పాటు- ఓట్ల లెక్కింపు సిబ్బందికి కొనసాగుతున్న శిక్షణ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**
ఈ 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లా ఓట్లను మంగళవారం జూన్ 4 వ తేదీన ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ ఓట్లతో సహా ఒకేసారి లెక్కించి, అదే రోజున ఫలితాలను కూడా వెల్లడిస్తారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ అంతా కూడా జిల్లా కేంద్రం కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జేఎన్టీయూ)లో జరుగ నున్నది. ఈవీఎంలను కూడా ఇదే విశ్వం విద్యాలయం డా.బీఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం భవనంలోని వివిధ విభాగాల్లోని స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలను భద్రపరిచారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలకు లోబడి జరిగే ఈ ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లనూ సజావుగా పూర్తి చేసారు.ఈ జిల్లా ఓట్ల గణనలో భాగంగానే ప్రత్తిపాడు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కూడా జరుగనున్నది. ఈ నియోజకవర్గంలోని ఏలేశ్వరం నగర పంచాయతీ, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని మొత్తం 84 గ్రామాల్లో 227 ఎన్నికల కేంద్రాల పరిధిలో పాత, కొత్త కలపి మొత్తం 2,17,267 మంది ఓటర్లు నమోదు అయ్యారు. వీరిలో పురుషులు 1,07,189 మంది, మహిళలు 1,10,057 మంది, ఇతర ఓటర్లు 21 మంది ఉన్నారు. మే 13న జరిగిన ఎన్నికల్లో 1,74,788 (80.44శాతం) మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఓట్ల లెక్కింపునకు 18 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఇందులో ఈవీఎంలకి 14, ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు 3 టేబుళ్లు, సర్వీసు ఓట్ల లెక్కింపునకు 1 టేబుల్ను ఏర్పాటు చేశారు. ఒక్కో టేబులుకు పరిశీలకుడు, కౌంటింగ్ సూపర్వైజరు, అసిస్టెంటు ఉంటారు. ప్రతి టేబుల్ వద్ద ఆయా అభ్యర్థుల ఏజెంట్లు ఉంటారు.నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోని ఏలేశ్వరం 1-57, ప్రత్తిపాడు. 58-130, శంఖవరం 131-179, రౌతులపూడి 180-227 వరకు వరుస సంఖ్యలో ఎన్నికల బూత్ లు ఉన్నాయి. మొదటిగా ఏలేశ్వరం మండలం మొదలుకొని ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమమై, వరుసగా ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలంతో ముగుస్తుంది. ఏజెంట్లు, ఎమ్మెల్యే అభ్యర్థుల స్వీయ పర్యవేక్షణలో మొత్తం మీద 17 వలయాల్లో ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుంది. దీంతో పోటీలో ఉన్న మొత్తం 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు ఓటముల ఫలితాలు అక్కడి కక్కడే భేషరతుగా తేలిపోతాయి. కాకినాడ జిల్లా, పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని శాసనసభా నియోజకవర్గాలు ఏఆర్ఓలు, ఆర్ఓలు, నియోజకవర్గంలోని అన్ని ఏఆర్ఓలను అన్ని సెగ్మెంట్ల కోసం కేటాయించారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల నిర్వహణ, కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో పరిశీలకులు, కౌంటింగ్ సిబ్బందికి రోజువారీ జూన్ 3 వ తేదీ వరకూ శిక్షణ కొనసాగుతూంది.

# భీమనపల్లిలో రజస్వల వేడుకలో టి.డి.పి.నాయకులు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
(30-05-2024) అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, భీమనపల్లి గ్రామం, శింగరాయిపాలెం వాస్తవ్యులు కన్నీడి రమేష్, శ్రీమతి లక్ష్మికళ్యాణి దంపతుల ఏకైక కుమార్తె చి.ల.సౌ. లావణ్యశ్రీ రజస్వల వేడుకకు హాజరై చిరంజీవి ని ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు మరియు అమలాపురం నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావులి...ఈ వేడుకలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, అల్లవరం మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, ఇసుకపట్ల రఘబాబు, నంద్యాల దొరబాబు, మున్నాబత్తుల రమణ, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, సాధనాల ఆదిశేషు, అధికారి బాబ్జి, దేశినీడి శ్రీనివాస్, సాధనాల సురేష్, దున్నాల దిలీప్ మరియు శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు

# ట్విన్స్ కి రక్తదానం చేసిన ఆజాద్ ఫౌండేషన్ సభ్యుడు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అయిదురోజుల ట్విన్స్ బేబిస్ కి అత్యవసరంగా బి .పాజిటివ్ ప్లేట్ లెట్స్ కావాలి అని ఆజాద్ పౌండేషన్ కి ఫోన్ రావడం అప్పటికే చిక్కం బాల సమీర్ బ్లడ్ బ్యాంకు వద్ద ఉండటం వెంటనే రక్తదానం చెయ్యడం జరిగింది. సమీర్ ని ఆజాద్ పౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగసుధా కొండ, చిక్కం సుధాకర్, పేరాబత్తుల బాలాజీ అభినందనలు తెలిపారు

# జూన్ 1న ఘనంగా హనుమజ్జయంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
వచ్చే నెల 1వ తేదీన పుష్కరాలరేవులోని గోషాధ గోసాయిబాబావారి మఠంలో హనుమజ్జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి మఠంలో వేంచేసి ఉన్న ఆంజనేయస్వామికి సుగంధ ద్రవ్యాలు, పలురకాల పండ్లరసాలు, పంచామృతాలు,సింధూరం, తమలపాకులు, తులసీదళాలతో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మశ్రీ బొండాడ దుర్గా రాజేంద్రప్రసాద్ సిద్ధాంతి,ఆయన శిష్య బృందం ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు.భక్తులంతా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆంజనేయస్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని బ్రహ్మశ్రీ దుర్గా రాజేంద్రప్రసాద్ సిద్ధాంతి కోరారు.

# ఆంధ్రప్రదేశ్ లో రాష్టపతి పాలన దిశ గా కుట్ర జరుగుతుందా..?

### - మేడా శ్రీనివాస్, సందేహం, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఎన్నడు లేని విధంగా ఆంధ్రప్రదేశ్ కు 20 "పారామిలిటరీ" బలగాలు అవసరం వుందని నిఘా వర్గాలు సూచించటం వెనుక ఆంతర్యం ఏమిటి !ఆంధ్రప్రదేశ్ లో శాంతి భద్రతల సమస్యలు సృష్టించే విధంగా బారి స్థాయిలో కుట్ర జరుగుతుందా !బయట ప్రాంతాల నుండి కిరాయి మూకలు మన రాష్ట్రంలోకి ప్రవేశించాయా !అసలు నిఘా వర్గాల నివేదిక లో నిజమెంత ! అబద్ధం ఎంత ! ఆంధ్రప్రదేశ్ పై మోడీ రాజకీయ కుట్ర ఏమైనా దాగి వుందా !చెదురు మొదురు హింసాత్మాక ఘటన లను బూచిగ చూపించి రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయిస్తారా అని మేడా శ్రీనివాస్ అన్నారు.

# నేషనల్ సేవా రత్న అవార్డు అందుకున్న మానస అప్పారావు



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం నియోజకవర్గం రాజానగరం గ్రామానికి చెందిన మునస అప్పారావుకు ప్రతిష్టాత్మకమైన నేషనల్సేవారత్న అవార్డు అందుకున్నారు. యుఎస్ఎకు చెందిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ, గాడ్ సన్ హెూలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడెమీ వారు సంయుక్తంగా ఈ అవార్డును భాగ్యనగరం లో జరిగిన ప్రదానోత్సవ కార్యక్రమంలో అప్పారావుకు జిఎస్హెచ్ఎస్టిఏ ఫౌండర్, చైర్మన్ %డ% హెచ్ఆర్పిసి ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవి ప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. రాజానగరం పరిసర ప్రాంతాల్లో వైద్యం,విద్యకు సంబంధించి తగిన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఎవరికి ఏ ఆర్థిక కష్టం వచ్చినా తన వంతు సాయం చేయడమే గాక బంధుమిత్రుల ద్వారా వారిని ఆదుకోవడంలో ముందుండడంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ సేవరత్న అవార్డును అందజేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ మే / 30/ 2024

04

www.viswamvoice.com


## తొలి ట్రెండ్స్‌లో..

# కూటమికే ఆధిక్యం...!?

- ఏపీలో జూన్ 4న ఏమి జరగనుంది
- పోస్టల్ బ్యాలెట్ రికార్డు స్థాయిలో పోలింగ్
- పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టడానికి ప్రత్యేకంగా టేబిల్స్ వేసి మరీ ఈసీ ఏర్పాట్లు





**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీలో జూన్ 4న ఏమి జరగనుంది అన్నది ఒక ఎడ తెగని ఉత్కంఠ. అయితే ఆ రోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి కౌంటింగ్ స్టార్ట్ అవుతుంది. ఏపీ వ్యాప్తంగా ఉన్న మొత్తం ఉమ్మడి పదమూడు జిల్లాలలో కూడా శరవేగంగా ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఈసారి పోలింగ్ లో ఒక కీలక డెసిషన్ తీసుకోబోతున్నారు. అదేంటి అంటే పోస్టల్ బ్యాలెట్ ని మొదట లెక్కించడం. సాధారణంగా కూడా అదే జరుగుతుంది. కానీ ఈసారి మరింత ఫోకస్డ్ గా దీని మీద ఈసీ దృష్టి పెట్టడానికి కారణం పోస్టల్ బ్యాలెట్ కూడా ఆషామాషీ రికార్డు క్రియేట్ చేయలేదు. ఏకంగా కొన్ని జిల్లాలలో అయితే నూరు శాతం కూడా ఓటింగ్ నమోదు అయింది.

దాంతో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టడానికి ప్రత్యేకంగా టేబిల్స్ వేసి మరీ ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏకంగ అయిదు లక్షల దాకా పోస్టల్ బ్యాలెట్ పోల్ అయింది ఈసారి అని అంటున్నారు. సాధారణ ఎన్నికలతో పాటుగానే వాడిగా ఇది జరిగింది అని చెబుతున్నారు. దీంతో మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కించి ఆ మీదట సాధారణ ఓట్లను లెక్క పెడతారు అని అంటున్నారు పోస్టల్ బ్యాలెట్ లో ఎక్కువ శాతం ఓట్లు ఎవరికి పడ్డాయి అంటే...కూటమికి అని అనధికారికంగా ప్రచారం సాగుతోంది. ఉద్యోగులు ఉపాధ్యాయులు వివిధ వర్గాలు సర్కార్ మీద ఆగ్రహంగానే ఇంత పెద్ద ఎత్తున ఓట్లు వేశారు అని అంటున్నారు. అదే జరిగితే మాత్రం వైసీపీకి బిగ్ షాక్ అని అంటున్నారు. ఇక ఒక ప్రముఖ సర్వే సంస్థ విశ్లేషకుడి అంచనా ప్రకారం చూస్తే నూటికి డెబ్బై అయిదు శాతం ఓట్లు కూటమికి పడ్డాయని అంటున్నారు. అంటే ఇది భారీగా వైసీపీకి నష్టం గా మారే అంశం. ఇక ఉదయాన్నే కౌంటింగ్ ప్రారంభం అయితే మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గంలో వచ్చే మెజారిటీలు అన్నీ భారీ ఎత్తున కూటమికే వస్తాయని అంటున్నారు. దాదాపుగా నూటికి తొంబై శాతం నియోజకవర్గాల్లో తొలి ట్రెండ్స్ లోనే కూటమి ఆధిక్యతను గట్టిగా చాటి చెబుతాయని అంటున్నారు. ఇక ఒక్కో జిల్లాలో సగటున ఏకంగా ముప్పై వేల దాకా పోస్టల్ బ్యాలెట్ పడింది. అంటే జిల్లాలో ఎవరేజ్ లెక్కన పది అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటే మూడు వేల ఓట్లు తక్కువ కాకుండా పోస్టల్ ఓట్లు జత కలుస్తాయన్న మాట. ఈసారి హెూరా హెూరీ పోరుగా సాగిన సంగతి విధితమే

అలాంటపుడు నూటికి డెబ్బై అయిదు శాతం ఓట్లు కూటమికి పడాయని ప్రచారం సాగుతోంది. చాలా చోట్ల వేయి అయిదు వందల ఓట్లతో కనుక గెలుపు ఓటములు సాగితే మాత్రం ఈ పోస్టల్ బ్యాలెట్ అక్కడ ఫలితాన్ని డిసైడ్ చేస్తుంది అని అంటున్నారు. ఆ విధంగా మొత్తానికి మొత్తం ఫలితాన్నే చేంజ్ చేసే సత్తా పోస్టల్ బ్యాలెట్ కి ఈసారి ఉంది అని అంటున్నారు. దాంతో ఇపుడు ఎవరైనా భారీ మెజారిటీలు అంటే పది వేలకు పై చిలుకు ఓట్లు సాధిస్తేనే తప్ప పోస్టల్ బ్యాలెట్ ప్రభావాన్ని తప్పించుకోలేరు అని అంటున్నారు.

ఇవన్నీ పక్కన పెడితే తొలి ట్రెండ్స్ టీడీపీ కూటమికి అనుకూలంగా రావడం అంటే జూన్ 4 తొలి గంటలల్లోనే ఏపీలో విపక్షం సంతోషాన్ని ఎవరూ ఆపలేరని అంటున్నారు. మధ్యాహ్నానికి ఫలితం తుది రూపు తెలియవచ్చు. అపుడు ఈ తొలి ట్రెండ్స్ ఓట్లు ఎంత మేరకు గెలుపుని శాసిస్తాయో చూసిన మీదట ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో విజేత నిర్ణయం అవుతారు. అంతవరకూ మాత్రం కూటమి ఆనందాన్ని జోష్ ని ఎవరూ ఆపలేరు అని అంటున్నారు. ఇక అసలు ఫలితాల్లో కూడా కూటమి కనుక జోరు ప్రదర్శిస్తే ఏపీ రాజకీయం టోటల్ చేంజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో...

స్ట్రాంగ్ రూమ్‌ల

## చుట్టూ రెడ్ జోన్..

ఎస్పీ శ్రీధర్



**అమలాపురం,విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎన్నికల ఓట్ల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల చుట్టూ ఉన్న గగనతలం లో అనధికార డ్రోన్ కార్యకలాపాల ను 2కిలోమీటర్ల మేర నిషేధించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ పేర్కొన్నారు.రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల మేరకు ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటుచేసిన శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీ చుట్టుపక్కల 2 కిలోమీటర్ల మేర రెడ్ జోన్ గా ప్రకటించినందున ఈ జోన్ నిబంధనలు వెంటనే అమలులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ ఆదేశించారు.ఈ రెడ్ జోన్ నిబంధనలు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అమలులో ఉంటాయని అన్నారు. ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమించిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.

## వరుపులను పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్

**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :**



ప్రత్తిపాడు నియోజకవర్గ లింగంపర్తి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వరుపుల సుబ్బారావుని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## యాచకులు లేని రాజమండ్రిని చూడాలని వుంది

గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టీ.కే.విశ్వేశ్వర రెడ్డి



**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:**

యాచకులు లేని రాజమండ్రి నగరాన్ని చూడాలని వుందని గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల బ్రిటిష్ నేషనల్ యూనివర్సిటీ నుంచి సామాజిక సేవ రంగంలో గౌరవ డాక్టరేట్ అందుకుని ఆయన తిరిగి రాజమండ్రి నగరానికి వచ్చిన నేపథ్యంలో గురువారం నగరంలోని పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణ సాయి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనకు బ్రిటిష్ నేషనల్ యూనివర్సిటీ సామాజిక సేవ రంగంలో ప్రదానం చేసిన గౌరవ డాక్టరేట్ తన బాధ్యతలను మరింత పెంచేందుకుదోహదం చేసిందని సంతోషం వ్యక్తం చేశారు.గోదావరిలో కలుస్తున్న పేపర్ మిల్లు వ్యర్థ జల కాలుష్యానికి వ్యతిరేకంగా పుష్కరాల రేవులో తను 46 రోజుల పాటు చేపట్టిన ఉద్యమానికి ప్రతిఫలంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నమామి గోదావరిలో భాగంగా 54 కోట్ల రూపాయలు, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి 34 కోట్లు రూపాయలు,మ్యాచింగ్ గ్రాంట్ గా రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ వారు 7 కోట్లు రూపాయలు కలిపి మొత్తం 95 కోట్ల రూపాయలు తో రాజమండ్రిలో వస్తున్న మురుగునీరు శుద్ధికి హుకుంపేట దగ్గర మురుగునీరు ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుచేసి మురుగునీరిని శుభ్రపరిచే విధంగా అక్కడ మినిస్టర్ ఆదిమూలపు సురేష్ తో శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.ఎంతో చారిత్రక ప్రాధాన్యత గల రాజమండ్రిలో గోదావరి జల కాలుష్యంతో పాటు ఎన్నో సామాజిక సమస్యల్ని అధ్యయనం చేశానని ఆయన వివరించారు.గోదావరి నదిలో స్నానం చేసిన భక్తులు అదే నీటితో ఆచ్యమనం చేసి తాగే విధంగా ఉండాలని ఆయన అన్నారు.గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రతి రాష్ట్రంలో ఒకరి చొప్పున సెలెక్ట్ చేసి ఎంపిక చేయగా విద్యారత్న అవార్డును తనకు రాష్ట్రపతి భవనంలో ఇవ్వడం జరిగిందని అన్నారు.యాచకులకు జీవకారుణ్య సంఘంఆశ్రయం ఇవ్వాలి:గౌతమి జీవ కారుణ్య సంఘానికి వందల కోట్లు ఆస్తులు ఉన్నాయని ఆయన చెపుతూ ఆ సంస్థ ముందుకు వచ్చి నగరంలోని యాచకులను జీవ కారుణ్య సంఘంలోకి తరలించి ఆశ్రయం కల్పించాలని సూచించారు. మానవ సేవే మాధవ సేవ నినాదాన్ని జీవ కారుణ్య సంఘం భుజాలకు ఎత్తు కోవాలని పిలుపునిచ్చారు.ఉపాధి లేని రాజమండ్రి:సాంస్కృతిక వైభవోపేతమైన రాజమహేంద్రవరం నగరంలో ఎన్నో పరిశ్రమలు మూత పడ్డం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందని విశ్వేశ్వర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.నాడు క్వారీ పరిశ్రమ పదివేల మంది సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. రాజమండ్రి గోదావరి సిరామిక్ పరిశ్రమ ఆసియాలోనే నెంబర్ వన్ పరిశ్రమగా నిలిచిందని ఉదహరించారు.అలాగే స్పిన్నింగ్ మిల్లు ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని వివరించారు.నేడు రాజమండ్రిలో పేపర్ మిల్లు తప్ప ఎలాంటి పరిశ్రమ లేదని అన్నారు.ఉన్న హార్లిక్స్ ఫ్యాక్టరీ కూడా రేపో మాపో హరీ అన్నట్లు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సైతం మూత పడ్డం రాజమండ్రిలోని పారిశ్రామిక ప్రగతి ఏ పాటిదో అర్థమవుతోంది చెప్పారు.రాజమండ్రి అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలనిప్రభుత్వాన్ని కోరారు.రాజమండ్రిలోని పందిరి మహాదేవుడి పేట,శెట్టిబలిజ పేట,బృహనాల పేట,ఇందిరా నగర్ కాలనీ,రాజీవ్ నగర్ కాలనీ,గోదావరి గట్టు పైన ఉన్న పల్లీలకు, నటరాజు జయరాం బాంబే గృహాలు, ఆదెమ్మ దెబ్బ వాంబే గృహాలు కొరకు గవర్నమెంట్ తో పోరాడి గవర్నమెంట్ చేత ఇల్లులు నిర్మింపజేసి పేద ప్రజలకు మరియు బృహనులకు సొంత ఇల్లు అందించే విధంగా కృషి చేశానని అన్నారు.మాజీ సైనికుల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఉంటూ 23 మంది మాజీ సైనికులకు ఒక సైనికుడికి ఐదు ఎకరాల చొప్పున విజయనగరం జిల్లాలో భూమి ఇప్పించడం జరిగిందని అన్నారు.15 సంవత్సరాలు క్వారీ వర్కర్స్ యూనియన్ కి ప్రెసిడెంట్ గా ఉంటూ క్వారీలో ప్రమాదవశాత్తు మరణించినట్లయితే వారి దహన సంస్కారాలకు, దిన కార్యాలకు ఆర్థిక సహాయం చేశారని అన్నారు.28 సంవత్సరంలు పేపర్ మిల్ ఆఫీసర్స్ యూనియన్ కి ప్రెసిడెంట్ గా ఉంటూ ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా కొన్ని వందల మందికి పేపర్ మిల్లులో ఉద్యోగాలు అర్హతను బట్టి వేయించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ సొంత డబ్బుతో గతంలో రెండు బస్సు షెల్టర్ లను రాజమండ్రిలో నిర్మించడం జరిగిందని, అలాగే పూర్తి సైజు రాజీవ్ గాంధీ గారి విగ్రహాన్ని ఐదు అడుగుల గ్లోబ్ మీద సీతంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని, డాక్టర్ ఏ.బి. నాగేశ్వరావు ఫుల్ సైజు విగ్రహాన్ని సీతంపేటలో పెట్టడం జరిగిందని, ఫుల్ సైజు మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆర్యాపురం మూలగోయ్య సెంటర్లో పెట్టడం జరిగిందని, కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఇవ్వడం జరిగిందని, రాజమహేంద్రవరంలో మహిళలకు జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పి.జి. కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, బాపట్ల పొలిటికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో పొలిటికల్ గా ట్రైనింగ్ తీసుకోవడం జరిగిందని, అలాగే రాజమహేంద్రవరంలో సేవాదళ్ ట్రైనింగ్ క్యాంప్ కండక్ట్ చేయడం జరిగిందని అన్నారు.ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా కలిగించిన ప్రజా చైతన్యాన్ని గుర్తించి తనకు ఈ గౌరవ డాక్టరేట్ ఇచ్చినట్లు ఆయన చెప్పారు.సమావేశంలో నెల్లి అప్పారావు, కే.ఎస్. పట్నాయక్, బి అప్పారావు ఎస్. వి. వి. రెడ్డి, చుండ్రు వీరభద్ర రావు, ప్రవీణ్ కుమార్,రాజమహేంద్రి విద్యాసంస్థల డైరెక్టర్ తేతలి స్వరూప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రంలో గోప్యత, క్రమశిక్షణ కలిగి ఉండాలి

**గుర్తింపు కార్డులు, పత్రాలు జారీ చేసిన వారికీ మాత్రమే యూనివర్సిటీ లోకి అనుమతి**

**జిల్లా ఎన్నికల అధికారి డా.మాధవీలత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

నన్నయ్య యూనివర్సిటీలో జూన్ 4 వ తేదీన నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా కౌంటింగ్ హాల్ లో విధులు నిర్వహించే కౌంటింగ్ సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్స్ కు తగిన గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కౌంటింగ్ హాల్‌లోకి నిర్దేశించిన వ్యక్తులను మాత్రమే యూనివర్శిటీ క్యాంపస్ లోకి అనుమతించనున్నట్లు తెలియ చేశారు. కౌంటింగ్ సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్స్ కోసం పార్కింగ్ స్థలంలో బస్సులు ఏర్పాటు చేశామని, అక్కడికి చేరుకున్న తరువాత అక్కడ నుంచి జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులు ద్వారా నన్నయ్య యూనివర్సిటీకి తీసుకొని రావడం జరుగుతుందని అన్నారు. అక్కడ విధుల్లో ఉండే పోలీసులు, రెవిన్యూ అధికారులకి తగిన గుర్తింపు కార్డులు చూపించిన వారికి కేటాయించినా బస్సులో ప్రయాణం చేసే వెసులుబాటు కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఓట్ల లెక్కింపులో భాగంగా కౌంటింగ్ సూపర్‌వైజర్లు మరియు కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు లకీ ఆయా రిటర్నింగ్ అధికారులు ద్వారా కలర్ కోడ్ ఇస్తూ గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎన్నికల కమిషన్ (ఈసిఐ) ద్వారా అధికారం పొందిన వ్యక్తులు, అధికార లేఖను కలిగి ఉన్న వారిని మరియు పరిశీలకులను అనుమతించడం జరుగుతుందన్నారు. ఆ మేరకు ఎన్నికలకు సంబంధించి విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లు అనుమతిస్తామని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రారంభమయ్యే ముందు, కౌంటింగ్ హాల్‌లో మరెవరూ లేరని సంబంధిత నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి నిర్ధారించుకోనున్నట్లు తెలిపారు.

**కౌంటింగ్ సిబ్బంది అనుసరించాల్సిన మార్గదర్శకాలు :**

**విధులు బాధ్యతలు**

రిటర్నింగ్ అధికారి ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలి. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించడం జరుగదు.. కౌంటింగ్ సందర్భంలో గోప్యత పాటించడం, జవాబుదారీతనం కలిగి ఉండాలి. రిటర్నింగ్ అధికారి సూచనలు మేరకు కౌంటింగ్ ప్రక్రియ నిర్వర్తించాలి

**మైక్రో అబ్జర్వర్స్, పరిశీలకుల సూచనలు పాటించాలి**

గోప్యత నిర్వహణ కోసం ఓట్ల లెక్కింపు ప్రారంభానికి ముందు, రిటర్నింగ్ అధికారి %=ౢా% సెక్షన్ 128లోని నిబంధనలను చదివి వివరిస్తారు. చట్టం, 1951 మరియు రూల్ 54 ఎన్నికల నియమాలు 1961 యొక్క ప్రవర్తన, హాజరైన వారందరి సమాచారం కోసం మరియు వారి భాగస్వామ్యానికి సంబంధించిన గోప్యత నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేస్తారు. కౌంటింగ్ హాల్ లోపల ఉన్న ప్రతి వ్యక్తి చట్టం ప్రకారం నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలు పై అవగాహన కల్పించడం జరుగుతుంది.

**కౌంటింగ్ ఏజెంట్స్ విధులు, బాధ్యతలు**

ఎన్నికల నియమాలు 196%శ్రీ% యొక్క ప్రవర్తన నియమావళిని అనుసరించి కౌంటింగ్ హాల్ లోపలకు కౌంటింగ్ ఏజెంట్లు అనుమతించడం జరుగుతుంది. ముందుగా ఆయా పార్టీలు, అభ్యర్థులు కోరిన వ్యక్తులను కౌంటింగ్ ఏజెంట్స్ గా నియమిస్తామన్నారు.
రిటర్నింగ్ అధికారి ముందు కౌంటింగ్ ఏజెంట్స్ తన అపాయింట్‌మెంట్ లెటర్ మరియు గుర్తింపు కార్డును సమర్పించిన తర్వాత, కౌంటింగ్ ఏజెంట్ తన అపాయింట్‌మెంట్ లెటర్‌లో ఉన్న డిక్లరేషన్‌పై రిటర్నింగ్ అధికారి ముందు సంతకం చేయాల్సి ఉంటుందని, సంబంధిత ఆర్వో లేఖ ధృవీకరణ తర్వాత కౌంటింగ్ హాల్ లోకి అనుమతిస్తారు. ఇద్దరు కౌంటింగ్ ఏజెంట్స్ నియమించుకునే అవకాశం ఉందనీ, ఒక టేబుల్ వద్ద ఆయా పార్టి, అభ్యర్థి తరపున ఒక్కరినే అనుమతిస్తారు.. కౌంటింగ్ ఏజెంట్స్ అపాయింట్‌మెంట్, గుర్తింపు కార్డు మరియు డిక్లరేషన్, రిటర్నింగ్ అధికారి కౌంటింగ్ ఏజెంట్‌ను కౌంటింగ్ హాల్‌లోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. ఏజెంట్‌ని ఏ అభ్యర్థి తరపున, ఏ టేబుల్ వద్ద కేటాయించడం జరిగిందో, జారీ చేసిన బ్యాడ్జి నిర్ధారణ చేసుకున్న తరువాత మాత్రమే రిటర్నింగ్ అధికారికి అనుమతించే అధికారం ఉంది. ప్రతి కౌంటింగ్ ఏజెంట్‌కు కౌంటింగ్‌ను వీక్షించే నిర్దేశించిన టేబుల్ క వద్ద కూర్చొని నిలబడుతూ పరిశీలించడం కోసం అనుమతి ఇవ్వడం జరుగుతుంది. కౌంటింగ్ కేంద్రం మొత్తం తిరగడానికి అవకాశం లేదు. అభ్యర్థి, అతని ఎన్నికల ఏజెంట్ లేనప్పుడు, రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద ఉన్న కౌంటింగ్ ఏజెంట్ మాత్రమే అన్ని కౌంటింగ్ టేబుల్‌ల చుట్టూ తిరగడానికి అనుమతించబడతారు.

**కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ ఏజెంట్ల సీటింగ్ ఏర్పాట్లు**

వరుసలుగా ఏర్పాటు చేసిన టేబుల్స్‌పైనే పోలింగ్ కేంద్రాల వివరాలు పట్టికలు ఏర్పాటు చేస్తారు, అందుకు ప్రాధాన్యతా కు అనుగుణంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అడ్డు వరుస వరుస సంఖ్యతో ఉంటుంది. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఆ మేరకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు, గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు , రిజర్వ్ చేయబడిన ఇతర రాష్ట్రాల గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు, నమోదిత కాబడి గుర్తింపు లేని పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు, తదుపరి స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియని పర్యవేక్షణ చేసే క్రమంలో ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్టు.. కోర్టులో హాజరు పర్చిన పోలీసులు..

**అంబాజీపేట,విశ్వం వాయిస్ న్యూస్ :**

ఇంటిలో ఎవరూ లేని సమయంను చూసి తాళాలు పగలకొట్టి విలువైన ఆభరణాలు అపహరించుకుపోయిన ఓ వ్యక్తిని అంబాజీపేట పోలీసులు అరెస్ట్ చేశారు.ఇందుకు సంభందించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పుల్లేటికుర్రుకు చెందిన గుమ్మడి గంగాధర్ (చందు) గత ఏడాది నవంబర్ 15న అదే గ్రామానికి చెందిన అయ్యగారి శివశంకర్ ఇంటి తాళాలు పగలగొట్టి విలువైన బంగారం, వెండి వస్తువులు దొంగిలించాడన్నారు. ఈ నెల 29న గంగాధర్ ముక్కామల లాకుల వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో అతనిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు. ఈ కేసును ఏఎస్సై పి.భగవన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారన్నారు.

## రాజీయోగ్యమైన కేసులు పరిష్కరించాలి

**- జూన్ 29వ తేదీన జాతీయ లోక్‌అదాలత్**

**- ప్రభుత్వ అధికారులు ,బ్యాంకింగ్ రంగ సంస్థల ప్రతినిధులుతో సమావేశం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గురువారం ఉదయం గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత జూన్ 29వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా వివిధ ప్రభుత్వ శాఖల అధికార్లు,బ్యాంకింగ్ రంగ సంస్థల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆయ సంస్థల కు చెందిన పెండింగ్ కేసులు వివరాలును అడిగి తెలుసుకున్నారు. జూన్ 29వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్లో ఆయా సంస్థల కు చెందిన రాజీయోగ్యమైన అన్ని కేసులు అధిక మొత్తంలో పరిష్కరించాలని చెప్పారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఏం.అనురాధ, రాజమహేంద్రవరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వినూత్న,కాకినాడ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.అప్పారెడ్డి, కోనసీమ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.శ్యామ్ బాబు, రాజమహేంద్రవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎ.శ్రీకాంత బాబు, రాజమహేంద్రవరం కన్స్యూమర్ ఫోరం ప్రెసిడెంట్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎ. విజయ్ ప్రకాష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, బి. ఎస్. ఎన్. ఎల్ ప్రతినిధులు, ఎలెక్ట్రికల్ డిపార్టిమెంట్ ప్రతినిధులు, వివిధ బ్యాంకింగ్ రంగ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులను పరామర్శించిన గంటి హరీష్







**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
రాజోలు నియోజకవరం, మల్కిపురం మండలం, మల్కిపురానికి చెందిన చెల్లిబోయిన నరసింహమూర్తి అలానే మట్టపర్రు గ్రామానికి చెందిన కడలి నాగేశ్వరావు కాలం చేయడంతో వారి కుటుంబసభ్యులని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగిందిరాజోలు మండలం, శివకోడు గ్రామానికి చెందిన లక్కింశెట్టి కృష్ణ, ముల్కిపల్లి గ్రామానికి చెందిన పితాని వెంకటేశ్వరావు , పొన్నమండ గ్రామానికి చెందిన కడలి లక్ష్మి వెంకట అన్నపూర్ణ , తాటిపాక కు చెందిన బిక్కిన వీరాస్వామి కాలం చేయడంతో వారి కుటుంబసభ్యులని పరామర్శించి ధైర్యం చెప్పిన ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్

## ఖరీఫ్ పంటకు జూన్ 1న సాగునీరు విడుదల

**- చీఫ్ ఇంజనీరు ఆర్.సతీష్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గోదావరి డెల్టా సిస్టం పరిధిలో ఖరీఫ్-2024 (ఫ.స.లీ.1434) పంటకు సంబంధించి ఉన్నతా ధికారుల అనుమతితో మూడు ప్రధాన కాలువలు అనగా గోదావరి తూర్పు, మధ్యమ మరియు పశ్చిమ డెల్టా ప్రధాన పంట కాలువలకు జూన్ 1వ తేదీన ఉదయం 10.30 గంటలకు నీటి విడుదల చేయుటకు నిర్ణయించడమై నదని ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ర్.సతీష్ కుమార్ గురువారం ఒక టనలో తెలిపారు.

## టీబీ నివారణకు బీసీజి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోండి

**ధారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి**



**ముంచంగి పుటు విశ్వం వాయిస్ న్యూస్:**
అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగి పుట్ మండలంలోని , దారేల గ్రామా పంచాయతి వ్యాప్తంగా జరుగుతున్న బీసీజి వాక్సిన్ గురువారం చీకుచింతా లో జరిగింది, ఈ కార్య క్రమంలో లో సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతు బీసీజీ వాక్సిన్ ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దిని వల్ల టీబీ రాకుండా నివారణ చేసుకోవచ్చని రక రకాల చెడు వ్యసనాల వాళ్ళ టీబీ కానీ నోటి క్యాన్సర్ కానీ వస్తున్నాయని మన ఆరోగ్యం మనదే భాధ్యత అని వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల టీబీ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ ఉపయోగ పడుతుంది అని, ఇమ్యూనిటీ సామర్థ్యం పెంచుకోవడానికి ఉపయోగ పడుతుంది అని సర్పంచ్ పాండు రంగ స్వామి అన్నారు. ఈ కార్య క్రమంలో లో ఏంఎల్ హెచ్పి తులసి, సెక్రటరీ అర్జయ్య , ఇంజినీరింగు అశిస్టాంట్ గిరీష్ దొర, ఏఎన్మ్ రాజేశ్వరి, కాంత , ఆశ వర్కర్ల పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా 200 చెట్లు నరికిన వారిపై,ఫారెస్ట్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి

**- భారత్ ఆదివాసి పార్టీ డిమాండ్.-- తెర వెనుక కథా నాయకులు ఎవరు?**

**- మొక్కలు నాటండని ఒక ప్రక్క ప్రచారం చేస్తూ.మరో వైపు చెట్లు నరికివేత-**

**- చెట్లు నరికిన వారిపై చర్యలు ఎక్కడ?**



**దేవిపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,దేవి పట్నం మండలం,ఇందుకూరు పేట గ్రామ పంచాయితీలోని పోతుకొండ గ్రామంలో అనుమతి లేకుండా 200 చెట్లు నరికిన వారిపై ఫారెస్ట్ అధికారులపైక్రమశిక్షణ చర్యలు చేపట్టాలి అని భారత్ ఆదివాసి పార్టీ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్ మాట్లాడుతూ రాజు తలుసుకుంటే దెబ్బలకు కొదవ లేదు అనేది పాత నానుడి.అధికారులు,పెత్తందారులు తలుసుకుంటే అక్రమాలకు అడ్డు అదుపు లేదనేది కొత్త నానుడి... ఏజెన్సీ ప్రాంతంలో గత 2024 ఏప్రియల్ నెల 13వ తేదీన ఒక గిరిజనేతరుడు ములగాడ జగదీష్ తన వ్యక్తి గత అవసరాల నిమిత్తం ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండానే ఇందుకూరు పేట గ్రామ పంచాయితీలోని పోతు కొండ గ్రామం నుండి శరభ వరం గ్రామం వరకు అర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న సుమారు 200 చెట్లు నరికిన దృశ్యాలు కనిపిస్తున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు గాని,అర్ అండ్ బి అధికారులు గాని అభ్యంతతరం తెల్పక పోవటంతో అర్ అండ్ బి రోడ్డు పక్కన ప్రభుత్వం వారు గతంలో వేచిన చెట్లు మొదలకు నరికి గిరిజనేతరుడైన ములగాడ జగదీష్ తన వ్యక్తి గత అవసరాల నిమిత్తం విద్యుత్ స్తంభాలు వేసుకుంటూ వస్తుంటే ఎటువంటి అనుమతి లేకుండా ఎందుకు చెట్లు నరికారు, ఎందుకు విద్యుత్ స్తంభాలు ఏస్తున్నారని ప్రభుత్వ అధికారులు విద్యుత్ స్తంభాలు వేయకుండా నిలుపుదల చేయవల్చిందిపోయి చోద్యం చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు వేసిన ములగాడ జగదీష్ పై మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లంశేఖర్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులకు ఆదివాసీలపై చిత్త శుద్ధి ఉంటే దేవి పట్నం మండలంలోని మారు మూల గ్రామాలకు వర్ష కాలంలో చెట్లు కొమ్మలు విరిగి కరెంట్ తీగలు మీద పడటంతో కరెంట్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ లేక అంధకారంలో రోజుల తరబడి ఉన్న సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యాణమయం మార్గంగా యం.రావి లంక గ్రామం నుండి తారు రోడ్డు వెంబడి కరెంట్ స్తంభాలు పోతవరం గ్రామం వరకు వేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.గిరిజనేతరుడు ములగాడ జగదీష్ వ్యక్తి గత అవసరాల నిమిత్తం ఎటువంటి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి అనుమతి లేకుండా అర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న చెట్లు నరికి విద్యుత్ స్తంభాలు వేసిన అతనిపై ఫారెస్ట్ డిపార్ట్మెంట్అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రూల్ కాదని వెనెక్కి తగ్గేవారు కౌంటింగ్ ఏజెంట్‌గా వద్దు : సజ్జల రామకృష్ణారెడ్డి

**ఐదేళ్ల పాలనలో అడుగడుగునా అక్రమాలకు పాల్పడిన వైఎస్సార్సీపీ కౌంటింగ్ రోజునా అదే మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది.**

**వైఎస్సార్సీపీ నాయకుల వద్ద ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు దానికి ఊతమిస్తున్నాయి.**

**రూల్ కాదని వెనెక్కి తగ్గేవారు తమ కౌంటింగ్ ఏజెంట్‌గా వద్దని సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్**
ఐదేళ్ల పాలనలో అడుగడుగునా అక్రమాలకు పాల్పడిన వైఎస్సార్సీపీ కౌంటింగ్ రోజునా అదే మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. వైఎస్సార్సీపీ నాయకుల వద్ద ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు దానికి ఊతమిస్తున్నాయి. రూల్ కాదని వెనెక్కి తగ్గేవారు తమ కౌంటింగ్ ఏజెంట్‌గా వద్దని సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఆ పార్టీ చీఫ్ కౌంటింగ్ ఏజంట్లకు కొన్ని మార్గదర్శకాలు జారీ చేశారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ చీఫ్ కౌంటింగ్ ఏజంట్ల అవగాహన సదస్సులో సజ్జల పాల్గొని మాట్లాడారు. అందులో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మన టార్గెట్ ఇదీ అని దృష్టిలో పెట్టుకుని దానికి అవసరమైనవి తెలుసుకోవాలి. వారనుకున్నట్లుగా అడ్డం కొట్టకుండా ఆపేందుకు ఏమేం రూల్ పొజిషన్ ఉన్నాయో చూసుకోవాలని సజ్జలు వ్యాఖ్యానించారు. మనవి ఒక్క ఓటు కూడా చెల్లనివిగా చేసే పరిస్థితి రాకుండా అడ్డుకునేందుకు ఏమేం చేయాలనేది చూసుకోవాలి. అంతే తప్ప రూల్ అలా ఉంది కాబట్టి దాని ప్రకారం పోదామని మనం కూర్చోవట్లేదని వెల్లడించారు. మనకు అనుకూలంగా అవతలి వాడి ఆటలు సాగకుండా రూల్‌ని ఎలా చూసుకోవాలి? అవసరమైతే దానికోసం ఎంతవరకు ఫైట్ చేయాలనేది నేర్చుకుందామని తెలిపారు. ఇందులో కౌంటింగ్ ఏజెంట్ తన వంతు పాత్ర పోషించేటట్లు వారి మెదడులోకి మీరు బాగా ఎక్కించాలని చీఫ్ కౌంటింగ్ ఏజంట్లనుద్దేశించి సజ్జలు అన్నారు. పొరపాటున ఒకటి మనం వాదించినా పర్లేదు. కానీ, రూల్ కాదేమో అని వెనక్కు తగ్గేవాడైతే ఏజెంట్‌గా వద్దని పునరుద్ఘాటించారు. అవతల మన ప్రత్యర్థి ధర్మయుద్ధం చేసేవారు కాదు. వారికి తెలిసిన విద్య అడ్డంగా కొట్టడం, అది ఈసీ రూపంలో కావచ్చు ఇంకోటి కావచ్చు గమనిస్తూనే ఉన్నామని శ్రేణులకు పిలుపునిచ్చారు. వారి ఆటలు సాగనివ్వకుండా ఎలా చేయాలనేదే మన టార్గెట్. మళ్లీ బ్రహ్మాండంగా అధికాంలోకి వస్తున్నామని తెలిపారు. తొమ్మిదిన ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఇందులో ఎలాంటి అనుమానం లేదని నేతలకు హామి ఇచ్చారు. అయితే అవతలివారి ఆటలను సాగనిచ్చి, వాళ్లు మానసికంగా పెట్టే ప్రచారానికి మనం బెంబేలెత్తకుండా ముందుగానే వారి ఆటలు సాగకుండా చేసేందుకు మరింత అప్రమత్తంగా ఉంటున్నామని సజ్జల వైఎస్సార్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మామిడికుదురు , విశ్వం వాయిస్ న్యూస్:**
ఈనెల 31వ.తేదీ శుక్రవారం రాజోలు 132/33 కె.వి.లైనుకు వివిధ మరమ్మతులు నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావున 33/11 కె.వి.సబ్ స్టేషన్ పరిధిలో వచ్చు మామిడికుదురు,రాజోలు, మలికిపురం,సఖినేటిపల్లి మండలాల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున ప్రజలు సహకరించాలని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవికుమార్ కోరారు.

# మరో బలమైన ఉద్యమానికి,

## పోలవరం నిర్వాసితులు సిద్ధంగా ఉండాలి, ఎస్కే గౌస్,



**వేలేరుపాడువిశ్వం వాయిస్ న్యూస్:**
పోలవరం ముంపు నిర్వాసితులకు 2016 సంవత్సరం నుండి ఈరోజు వరకు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరావాసం పునర్నిర్మాణం( ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ ఇవ్వ కుండా నిర్వాసితులను పోలవరంలో ప్రాజెక్టులు నిలువునా ముంచేసినారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు,, ఇదిగో ఇస్తాం ,, అదిగో ఇస్తామని,, దగా ,, మోసంచేసి నిర్వా సితుల ఇవ్వాల్సినకోట్ల రూపాయలు డబ్బులు పెట్టుబడిదారీ బడా కాంట్రాక్టర్లకుదోచి పెట్టి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు అప్ప చెప్పారని, పాలక వర్గాల పార్టీలకుప్రాజెక్టు పనులు ప్రాధాన్యత ఇచ్చినిర్వాసితుల సమస్యలు పట్టించు కోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,గత 8 సంవత్సరాల నుండి కల్ల బొల్లి మాటలు చెప్పి ఓటుబ్యాంక్ రాజ కీయాలు చేశారని సర్వం కోల్పోతున్న నిర్వాసితుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని గౌస్ పేర్కొన్నారు,నిర్వా సిత ప్రజలుపాలక వర్గాల మోసాలకు గురి కాకుండా ఆర్ అండ్ ఆర్ నష్ట పరిహారం వచ్చేంతవరకు నిర్వాసితులందరూ ఐక్యంగా మరోబలమైన ప్రజాఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పోలవరం నిర్వాసితులందుకు సిద్ధంగా ఉండాలని కోరినారు,గతంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, వామ పక్ష,ప్రతిపక్ష పార్టీలు వేలేరుపాడు కుక్కునూరు మండలాలలోఅనేక ఉద్యమాలు చేసినప్పటికీ పాలకులు గాలికి వది లేసారని,2013 నూతన భూసేకరణ చట్టాన్ని అమలు చేయలేదని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ జి,ఓ 2017తో కటీఫ్ తేదీ పూర్తి అయి ఎనిమిది సంవత్సరాలు అయినందున దానిని రద్దుచేసికొత్త జీ,వో యిచ్చి, 18 సంవత్సరాలు నిండినవేలాది మంది యువతి యువకులందరికీ,కటీఫ్ డేట్ తో సంబంధం లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గౌస్ డిమాండ్ చేశారు,నిర్వాసిత ప్రాంతాల యువతకు,ప్రజలకు ఉద్యోగ, ఉపాధి, కొత్త ప్రభుత్వాలు చూ పాలని 2022 సంవత్సరంలో వచ్చినగోదావరి వరదలు అన్ని గ్రామాలను ముంచెత్తాయినీ . మండలాన్ని యూనిట్ గా తీసు కొని నిర్వాసితులందరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కేంద్ర రాష్ట్ర ప్రభు డిమాండ్ చేస్తుందని ఎస్ కే గౌస్ తెలిపారు,ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రజా పందా డివిజన్ నాయకులు బాసినేని సత్యనారాయణ, గంగాల కల్లయ్య, ఎం మల్లేష్, ఎం లక్ష్మయ్య, ఎం ముత్తమ్మ, పిఓడబ్ల్యూ డివిజన సహాయ కార్యదర్శి ఎస్కే మున్ని తదితరులు ఉన్నారు,

# ఘనంగాసిఐటియు ఆవిర్భావ దినోత్సవం




**ముంచంగి పుట్టు వ్రిశ్వం వాయిస్ న్యూస్:**
సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలో సిఐటియు జెండా అభిస్కరించారు.ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్ రావు మాట్లాడుతూసెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 30.05.1970లో కలకత్తాలో ఆవిర్భవించింది. భారతదేశంలో వర్గ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడటంలో ఒక చారిత్రక నేపధ్యంలో సిఐటియు ఏర్పడింది. ఆ నాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నది.ముఖ్యంగా 1991 నుంచి మన దేశంలో సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలను ఎదుర్కొనడంలో జరుగుతున్న పోరాటాల్లో సిఐటియు అగ్ర భాగాన ఉంది. ప్రభుత్వరంగ పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమాలను నిర్వహిస్తున్నది. దేశ వ్యాప్తంగా స్కీం వర్కర్లు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాలను దేశమంతా విస్తరింప చేసింది. రైతులకు మద్దతు గా మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక రైతు ఐక్య ఉద్యమాలను నిరంతరం సాగిస్తున్నది. గిగ్ కార్మికులు ఓబర్, ఓలా, జొమాటో, స్విగ్గి వగైరా కార్మికులను ఐక్యపరుస్తున్నది. అన్నింటిని మించి బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యపరచడానికి తీవ్రంగా కృషి చేస్తున్నది.తెలియజెయడం జరిగింది ఈ కార్యక్రమనికి ,ఎస్ విజయ కె డొంబ్రు పి బీమరావు పాంగి లక్ష్మి పాంగి నొబ్బిన పాంగి దేవకి పాల్గొన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం

**గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత...**



**డుంబ్రిగూడ్ విశ్వం వాయిస్ న్యూస్**
యోగతో సంపూర్ణ ఆరోగ్యమని డుంబ్రిగూడ గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత అన్నారు. సమ్మర్ క్యాంపుల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని సునీత ఆధ్వర్యంలో అనేక ఆటలు పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం గ్రంథాలయంలో విద్యార్థులకు యోగ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయశాఖ అధికారిని సునీత మాట్లాడుతూ. ప్రతి ఒక్కరికి యోగా ఎంతో అవసరమని, యోగ తోనే మనిషిలో ఉన్న ప్రతి భాగం దృఢత్వంగా ఉంటుందని ఆమె చెప్పారు. మనిషి శరీరంలో ఎన్ని భాగాలు అయితే ఉంటాయో ఒక్కో భాగానికి ఒక్కో యోగ ఆసనం ఉంటుందని ఆమె చెప్పారు. యోగ చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరు ఉదయాన్నే యోగ చేయడం వల్ల మల్ల బద్ద కం పోయి చురుకుదనం వస్తుందన్నారు. అనేక రకాలైన యోగ ఆసనాలు చేయడం వల్ల ప్రతి ఒక్కరు చురుకుతో పాటు అందంగా, పిట్టుగా, ఉంటారని చెప్పారు, లావుగా ఉన్నవారు లావు తగ్గాలన్న ప్రతిరోజు యోగ చేయాలన్నారు, ప్రతిరోజు ఉదయం యోగ చేయడం వల్ల శరీరంలో ఉన్న జబ్బులు పోయి భవిష్యత్తులో ఎటువంటి జబ్బులు రాకుండా ఉంటాయని ఆమె చెప్పారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**చీడికాడ విశ్వం వాయిస్ న్యూస**ఇసుక అక్రమ రవాణాకు రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేశారు. మండలంలోని కోనాం పంచాయతీలోగల కోనాం జలాసాయానికి ఆనుకుని ఉన్నా రహదారి పక్కన ప్రత్యేకంగా రహదారి ఏర్పాటు చేసి ఇసుకను అక్రమంగా తరలించకపోతున్నారు. పగటిపూట కాకుండా రాత్రులు ట్రాక్టర్లతో తరలించబోతూ జేబులో నింపుకుంటున్న వైనం పత్రికల్లో కథనాలు ప్రచరితం కావడంతో పాటు విలేకరులు రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా స్పందించిన అధికారులు వీఆర్వోకు ఆదేశించడంతో స్పందించిన వీఆర్వో ఇసుక రవాణా దారులు ఏర్పాటు చేసిన రహదారికి అడ్డంగా మట్టి వేసి గట్టు లా ఏర్పాటు చేశారు. ఇకపై ఇసుకను అక్రమంగా తరలిస్తే సహించేది లేదని చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వీఆర్వో మూర్తి తెలిపారు.

### తాగు నీటి కష్టాలు

## నీరు వృథా చేస్తే 2 వేల జరిమానా

హర్యానా నుంచి యమునా నీటి విడుదల లేకపోవడం ఢిల్లీలోని పలు ప్రాంతాలు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నాయి. ప్రజలు కనీస అవసరాలకు నీళ్లు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ఢిల్లీ జల్ బోర్డు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుంది. ఈ నేపథ్యంలో ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించాలని ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# 15 రోజుల అనంతరం రేపు రాష్ట్రానికి తిరిగి రానున్న జగన్



**గన్నవరం.విశ్వంవాయిస్ న్యూస్** విదేశీ పర్యటన ముగించుకుని సీఎం జగన్,భారతి దంపతులు గురవారం రాష్ట్రానికి రానున్నారు. ఇవాళ రాత్రి వారు లండన్ నుంచి తిరుగు ప్రయాణం కానున్నారు. రేపు ఉదయం గన్నవరం విమానాశ్రయాని కి వారు చేరుకోనున్నారు. కాగా ఎన్నికలతో బిజీబిజీగా గడిపిన జగన్ ఈ నెల 17న లండన్ పర్యటన కు వెళ్లారు.అక్కడి నుంచి కుమార్తెలతో కలిసి ఫ్రాన్స్, స్విట్జర్లాండ్లో ఆయన పర్యటించారు. 15 రోజుల అనంతరం రాష్ట్రానికి పయనమవుతున్నారు.

# జానాడు పొట్ట కోసం! కోటి విద్యలు!..



**వి.ఆర్.పురం విశ్వంవాయిస్ న్యూస్** జానాడు పొట్ట కోసం! కోటి విద్యలు!వివరాల్లోకి వెళితే పేరు హుసేన్ బై,ఊరు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ఒంటే కొనుగోలు చేసింది రాజస్థాన్,భిక్షాటన చేసేది అల్లూరి సీతారామరాజు జిల్లా! వరరామచంద్రాపురం,మండల కేంద్రంలోని,వడ్డిగూడెం గ్రామంలో వినూత్నమైన రీతిలో చేస్తున్నారు. విచిత్రంగా!ఒంటే ముస్లీంవక్తి కావడంతో ప్రజలు బాగానే ఆదరిస్తున్నారు.హుసేన్ బై మండలంలో మంచి ఆదరణ లభిస్తోంది.ఎంత ఇచ్చినా నవ్వుతూ సంతోషంగా తీసుకుంటూ నెమలి ఈకలకట్టతో దీవిస్తూ!ముందుకు సాగారు.ఈ వింతను మండలంలో ప్రజలు అద్భుతంగా రీసీవ్ చేసుకోవడం విశేషం.

# అధికారులతో ఎలక్షన్ కౌంటింగ్ పై మీటింగ్






**గోకవరం, విశ్వంవాయిస్ న్యూస్**
మండల కేంద్రమైన గోకవరంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం డిస్టిక్ లెవెల్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఇంచార్జ్ డిప్యూటీ కలెక్టర్ ఏ ఎస్ ఆర్ మూర్తి రెవెన్యూ సిబ్బందితో స్థానిక పోలీస్ సిబ్బందితో ఎలక్షన్ కౌంటింగ్ పై అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ గోకవరంలో ఉన్న పెట్రోల్ బంకుల వద్ద లూజు పెట్రోల్ అమ్మకూడదని అదేవిధంగా బాణాసంచా కాల్చరాదని అనుమతులు బాణాసంచా సామాగ్రి ఎవరి వద్ద ఉంచవద్దని ఆయన అధికారులకు ఆదేశించారు అనంతరం స్థానిక పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ రజిని, ఎస్ఐ నాగరాజు, ఎస్సైలు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

# హన్నా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు రక్తదాన శిబిరం



**గోకవరం, విశ్వంవాయిస్ న్యూస్** మండలంలో కృష్ణ పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బొడ్డు సువర్ణ కుమార్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సువర్ణ కుమార్ మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులను ఆదుకునే ఉద్దేశంతో కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ద్వారా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ఈ వ్యాధికి గురైన చిన్నారులకు ఈ రక్తము ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దొడ్డ విజయ్, చీకట్ల రాజు, చోడి శెట్టి గోపీనాథ్ గుప్తా, పసుమర్తి మరిడి రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీ శనగవిత్తనాలను సద్వినియోగం చేసుకోండి

## :-వ్యవసాయ అధికారి వెంకటరాముడు.

**పత్తికొండ విశ్వంవాయిస్ న్యూస్**
పత్తికొండ మండల వ్యవసాయ అధికారి ఏ వెంకట రాముడు ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని ఒకటి రెండు మూడు సచివాలయాల పరిధిలోని ఆర్ బి కే సెంటర్ దగ్గర గురువారం రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సబ్సిడీ పైన వచ్చే వేరుశనగ విత్తనాలను సద్వినియోగపరుచుకోవాలని దీనికి సంబంధించి మండలంలోని





ఆర్ బి కి సెంటర్లలో వారి పొలం పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డుతో జతపరిచి ఆర్ బి కే ల సెంటర్ల దగ్గర రిజిస్టర్ చేసుకొని సబ్సిడీ వేరుశనగ విత్తనాలు తీసుకోవాలని గురువారం పంపిణీ చేసిన ఆర్బికే కేంద్రాల యందు ఒకటి రెండు మూడు సెంటర్లకు సంబంధించి క్వింటాల 2850 వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయవలసి ఉండగా అందులో 1300 కేటాయించడం జరిగిందని మిగిలిన 1500 జూన్ మొదటి వారంలో రావడం జరుగుతుందని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏఈఓరియాజ్ భాష మరియు ఆర్ బి కే సిబ్బంది మల్లేష్ శ్రీనాథ్ రైతులు పాల్గొన్నారు.

# సాయి మల్లును పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**ప్రభ న్యూస్ విశ్వంవాయిస్ న్యూస్**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధిలోని మడిపల్లి గ్రామంలో ఇటీవల ఎంపి ఎన్నికల ప్రచారంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది మడిపల్లి గ్రామంలో ఇంటికి వచ్చిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి సాయి మల్లును గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి సందర్శించి పరామర్శించారు.అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సినియర్ నాయకులు పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ వెంకటనారాయణ గౌడ్, కాంగ్రెస్ మాజి మండల అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్,కాంగ్రెస్ సినియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్,మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి,నాయకులు వేల్పుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,సోమేశ్వర్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గ ప్రజలకు అందుబాటులోకి సంజయ్ వెంపాటి చారిటిబుల్ ట్రస్ట్ సేవలు



**తిరువూరు, విశ్వంవాయిస్ న్యూస్**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం లో ప్రారంభమైన సంజయ్ వెంపటి చారిటిబుల్ ట్రస్ట్ సేవలు లాంచనం గా రేపూడి గ్రామంలో సంఘ సేవకుల సమక్షంలో వెంపాటి అబ్రహామ్ మణిరత్నం అధ్యక్షతన పాత రేపూడి గ్రామంలో ప్రారంభించడం జరిగింది.ఈ సంధర్భం గా ఆ ట్రస్ట్ అది నేత అంతర్జాతీయ మోటివేషన్ టీవీ వర్తమానికులు సంజయ్ వెంపటి మాట్లాడుతూ సమాజంలో సంక్షేమానికి దూరంగా ఉంటూ ఆరోగ్య, విద్య, ఉపాది, లాంటి వాటిని నియోజకవర్గ లోని ప్రజలకు వాటిని అందుబాటు లోని కి తేవాలనే సంకల్పంతో సేవలు ప్రారంభించడం జరరిగిందని ఆ ఉద్ధేశం తోనే స్వచ్ఛందంగా మెడికల్ కిట్స్ పరికరాల ను వారికి ప్రప్రథమంగా అందించటం జరిగిందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా సంఘాల నాయకులు ఆర్గనైజర్ శీలం సుధీర్ కుమార్ ,అభిషేక్ జాన్ సిల్వాన్ లూకా యం యోహాన్ ,కె ఏసురత్నం, యం కృపాకర్,కె కుమార్ తదితరులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు ,

# 2.50 లక్షల పని దినాల కల్పన

## వలసలు వెళ్ళొద్దండి ఉపాధి కల్పిస్తాం: ఏపీవో వెంకటేశ్వర్లు



**పత్తికొండ మే 30 విశ్వంవాయిస్ న్యూస్** పత్తికొండ మండలంలో 2024 సంవత్సరానికి రెండు లక్షల 49 వేల,476 మంది ఉపాధి కూలీలకు పని కల్పించామని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పత్తికొండ ఏవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ జాబ్ కార్డులు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని పక్కాగా అమలుపరుస్తున్నామన్నారు. పత్తికొండ మండలంలో అత్యధికంగా హొసూర్ గ్రామంలో ఉపాధి పనులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని 16 రకాల పండ్ల మొక్కలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కావున ఉద్యాన పంటలు వేసేవారు ఉపాధి హామీ పథకంలో చిన్నా సన్నకర్ రైతులు దరఖాస్తు చేసినట్లయితే వారికి తక్షణమే సబ్సిడీపై ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు

# ఉపాధి హామీపథకం కూలీలకు రెండుపూటలా పనివిధానాన్ని రద్దు చేయండి

**గన్నవరం.మె 30 విశ్వంవాయిస్ న్యూస్**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రెండు పూటలా పని విధానాన్ని రద్దుచేయాలని వ్వవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తేలప్రోలు ఆత్కూరు గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని కొన్ని ప్రాంతాలలో రెండు పూటలా చేయిస్తున్నారని ఇది సరి కాదని దీనిని రద్దు చేయాలని అన్నారు. పలుగు, పార సాన పెట్టడానికి తట్ట కొనుగోలు కు, మంచినీళ్ళకు నగదును చెల్లింపులు జరగడం లేదని దానిని వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా వివాహం చేసుకున్న వారికి ప్రత్యేకంగా జాబ్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల కు అనుగుణంగా రోజు కూలీ కనీసంగా రూ 600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని కల్పించాలని కోరారు, పంట కాలువలో గుర్రపు డెక్క, నాచు తొలగించడం,కచ్చాడ్రెయిన్,



జంగిల్ క్లియరెన్స్ లాంటి పనులు గతకాలంలో కల్పించే వారిని అదేవిధంగా ఇప్పుడు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.


## హెల్త్ వాయిస్

### గొంతు గర గర పోవాలంటే



ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. ఈ సమయంలో బ్యాక్టీరియా మన శరీరంపై దాడికి సిద్ధమవుతుంది. ముఖ్యంగా గొంతు సమస్యలు తెగ ఇబ్బంది పెడతాయి. గొంతులో గరగరగా ఉందంటే మన శరీరంలోకి ఏవో బ్యాక్టీరియా ప్రవేశిస్తోందని, వాటిపై మన రోగ నిరోధక శక్తి పోరాడుతోందని అర్థం. జలుబు, జ్వరం, అలెర్జీలు, కాలుష్యం, పొగ వంటివి గొంతు గరగరకు దారితీస్తాయి. దీన్ని సులభంగా దూరం చేసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. గోరు వెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు వేసి తాగాలి. ఇలా చేస్తే గొంతులో గరగర మాయమవుతుంది. అల్లాన్ని పేస్ట్ చేసి, దాల్చిన చెక్కను పొడి చేసి, వాటితో టీ పొడి కలిపి టీ పెట్టుకొని తాగాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే ఫలితం కనిపిస్తుంది. అల్లాన్ని మెత్తగా నూరి, టీలో కలిపి ఐదు నిమిషాలు మరిగించి తాగినా మంచి ఫలితం ఉంటుంది. పుదీనా ఆకుల్ని నీటిలో వేసి ఐదు నిమిషాలు మరిగించి, ఆకులు తీసివేసి, ఆ నీళ్లు తాగాలి.

### పొద్దున్నే సంగీతం వింటే ఎన్ని ప్రయోజనాలో..?!



ఇంటర్నెట్‌డెస్క్ : రోజూ ఉదయాన్నే చాలామంది బద్ధకంగా నిద్రలేస్తారు. లేచీ లేవగానే.. ఆరోజు చేయబోయే పనులను గుర్తుకు తెచ్చుకుంటే మరింత ఒత్తిడికి గురవుతారు. ఎంత ప్రణాళికలు వేసుకుని నిద్ర లేచినా.. మూడ్ సరిగ్గా ఉండదు. ఆ సమయంలో మీకు నచ్చిన పాటలు వింటే.. ఉల్లాసంగా ఉంటారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. పొద్దున్నే నిద్రలేవగానే.. ల్యాప్‌టాప్ ముందు పెట్టుకుని కాఫీ తాగుతూ.. ఇ-మెయిల్స్ చెక్ చేసుకోవడం.. వాటికి రిప్లై ఇవ్వడం వంటివి జరుగుతూనే ఉంటాయి. ఆ పనులతోపాటు మీకిష్టమైన సంగీతం వింటే ఆరోజంతా ఎనర్జీగా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# వాకింగ్ ఏ సమయంలో చేస్తే బరువు తగ్గుతారు..?



ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవటం ఎంతముఖ్యమో వ్యాయామం చేయటం కూడా అంతే ముఖ్యం. వాకింగ్ శరీరానికే కాకుండా మానసిక ప్రశాంతత కూడా ఉపయోగపడుతుంది. వ్యాయామాల విషయానికి వస్తే అన్నింటిలోనూ చాలా తేలికైంది, ఖర్చు అవసరం లేనిది.. వాకింగ్. రోజూ వాకింగ్ చేయడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అయితే వాకింగ్‌ను కింద తెలిపిన విధంగా చేస్తే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి. వాకింగ్ చేసే వారు రోజుకు కనీసం గంట అయినా వాకింగ్ చేసేలా ప్లాన్ చేసుకోవాలి. అప్పుడే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి. అయితే గంట సేపు వాకింగ్ ఒకేసారి చేయలేకపోతే ఉదయం, సాయంత్రం 30 నిమిషాల చొప్పున చేయవచ్చు. ఇలా వాకింగ్‌ను సులభంగా పూర్తి చేయవచ్చు. వాకింగ్‌ను ప్రారంభించేటప్పుడు నెమ్మదిగా నడవాలి. క్రమంగా వేగం పెంచాలి. షుగర్ ఉంటే తప్పకుండా ఏదైనా కాస్త తిన్నాకే వాకింగ్ చేయడం మంచిది. ఇలా చేయటం వల్ల రక్తంలో గ్లూకోజు మోతాదులు పడిపోతాయనే ఆందోళన ఉండదు. మిగిలిన వారు మామూలుగా పరగడుపున కూడా నడవచ్చు. కడుపు నిండా తిని స్పీడుగా నడిస్తే గుండె మీద ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. ఇది మంచిది కాదు. వేడి వాతావరణంలో కాటన్ దుస్తులను ధరించి వాకింగ్ చేయాలి. అదే చలి వాతావరణంలో అయితే ఉన్ని దుస్తులను ధరించి వాకింగ్ చేయాలి. ఇలా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వస్త్రాలను ధరించి వాకింగ్ చేస్తే మంచిది. వాకింగ్ చేస్తున్నప్పుడు ఆయాసం వస్తే కొంత సేపు విశ్రాంతి తీసుకుని మళ్లీ వాకింగ్‌ను ప్రారంభించవచ్చు. అయితే గుండె జబ్బులు ఉన్నవారు వాకింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఎమర్జెన్సీ ఫోన్ నంబర్లను దగ్గర ఉంచుకోవాలి. ప్రతిరోజు 30 నిమిషాలు లేదా ఖాళీ సమయాల్లో 10 నిమిషాల చొప్పున వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే సాధారణ వ్యక్తులు ప్రతిరోజు 30 నుంచి 45 నిమిషాల నడక ద్వారా మంచి వ్యాయామ ఫలితాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన వ్యక్తులు గంటకు మూడు నుంచి నాలుగు మైళ్ల వేగంతో నడుస్తూ.. రోజుకు రెండు నుంచి నాలుగు మైళ్ల దూరం నడవాలని లక్ష్యంగా పెట్టుకోవచ్చు.

# కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలు

కొబ్బరినీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. లేత కొబ్బరి నీళ్లలో అనేక సూక్ష్మ పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్, పొటాషియం, సోడియం అత్యధికంగా ఉండి శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెంచి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ నీటిలోని కాల్షియం ఎముకల్ని, పళ్ళను దృఢంగా ఉంచి, కండరాల బలోపేతానికి సహకరిస్తుంది. శరీరంలో సహజ లవణాల్ని కోల్పోయినప్పుడు కలిగే అలసట నుంచి కొబ్బరి నీరు కాపాడుతుంది. విరోచనాలతో ఇబ్బంది పడే వారు శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు కొబ్బరి నీరు తాగాలి. మెగ్నిషియం, క్యాల్షియం, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఉన్న కొబ్బరి నీరు తాగడం వల్ల గర్భవతులకు మలబద్ధకం, జీర్ణకోశంలో సమస్యలు తలెత్తవు. పాలిచ్చే తల్లులు ఈ నీళ్లు తాగితే పాల ద్వారా వారి బిడ్డలకు ఈ పోషకాలు అందుతాయి. కొబ్బరి నీరు తల్లి పాలలో చేరి లారిక్ యాసిడ్‌ను పెంచుతుంది. దీనిలో యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి చిన్నపిల్లలు అనేక ఇన్ ఫెక్షన్ల నుంచి రక్షించబడతారు. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు రక్తపోటును తగ్గించడంలో సహకరిస్తాయి. కొబ్బరి నీరు మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, మూత్రపిండంలో రాళ్లను తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రి నిద్రపోయే ముందు కొబ్బరి నీళ్లను ముఖంపై రాసుకుంటే మొటిమలు, మచ్చలు



## బిజినెస్ వాయిస్

### ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ లాభాల్లో 65% వృద్ధి

గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ నికర లాభాలు 65.24 శాతం పెరిగి రూ.14.23 కోట్లుగా నమోదయ్యాయి. సంస్థ రెవెన్యూ 22.61 శాతం పెరిగి రూ.140.15 కోట్లుగా చోటు చేసుకుంది. 2023-24లో కంపెనీ మొత్తం ఆదాయం 20.95 శాతం వృద్ధితో రూ.379 కోట్లకు చేరినట్లు ఆ సంస్థ తెలిపింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.2 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. మెరుగైన ఆర్థిక ఫలితాలు సాధించామని.. తాము నిరంతరం విస్తరణపై దృష్టి పెడతామని.. అదే విధంగా 2024-25లో రూ.500 కోట్ల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సంస్థ సిఎండి చంద్రకాంత్ పటేల్ పేర్కొన్నారు.

### ఏడాదిలో 100 శాఖల ఏర్పాటు లక్ష్యం

#### పిరమల్ ఫైనాన్స్ వెల్లడి

పస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో మరో 100 శాఖలను ఏర్పాటు చేయలని లక్ష్యంగా పెట్టుకున్నామని పిరమల్ ఫైనాన్స్ ఎండి జైరామ్ శ్రీధరన్ తెలిపారు. తద్వారా 1,000 ప్రాంతాలలో 600 శాఖలకు చేరనున్నామన్నారు. 2024 మార్చి ముగింపు నాటికి 487 శాఖలు, 194 మైక్రోఫైనాన్స్ శాఖలకు విస్తరించినట్లు పేర్కొంది. ఎపి, తెలంగాణలో 57 శాఖలతో రిటైల్ వృద్ధిపై భారీ అంచనాలను పెట్టుకున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, గుంటూరు, కర్నూలు మొదలైన నగరాల్లో కార్యకలాపాలు కలిగి ఉన్నామని పేర్కొంది.

# డిజిటల్ మోసాలు ఏడింతలు

## రెండేళ్లలో అమాంతం పెరుగుదల-గతేడాది 36వేల బ్యాంకింగ్ మోసాలు

## క్లెయిం చేయని రూ.78,213 కోట్ల డిపాజిట్లు- ఆర్‌బిఐ వార్షిక నివేదికలో వెల్లడి



బ్యాంకింగ్ రంగంలో ప్రతీ ఏడాది ఆర్థిక మోసాలు ఎక్కువ అవుతున్నాయని ఆర్‌బిఐ వెల్లడించిన గణంకాల్లో తేలింది. ముఖ్యంగా సైబర్ మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాంకింగ్ మోసాలు రికార్డ్ స్థాయిలో 36,075కు చేరాయి. 2021-22లో ఈ కేసుల సంఖ్య 9,046, 2022-23లో 13,564గా చోటు చేసుకున్నాయి. వీటితో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన మోసాలు దాదాపు 300 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. అయితే.. మోసాలు పెరిగినప్పటికీ.. ప్రజలు పోగొట్టుకున్న సొమ్ము విలువ మాత్రం తగ్గడం కొంత ఊరట కల్పించే అంశం. 2021-22లో ప్రజలు రూ.45,358 కోట్ల సొమ్ము కోల్పోగా.. 2022-23లో రూ.26,127 కోట్లు, 2023-24లో రూ.13,930 కోట్లకు తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గురువారం తన వార్షిక నివేదికను వెల్లడించింది. ఆ వివరాలు..రూ.1457కోట్ల ఆన్‌లైన్ మోసాలు..గత రెండేళ్లలో మొత్తం సైబర్ మోసాలు 700 శాతం పెరిగినప్పటికీ.. వీటిలో నష్టపోయిన సొమ్ము 46.7 శాతానికి తగ్గడం విశేషం. "గడిచిన మూడేళ్లలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో ఎక్కువ మోసాలు జరగ్గా.. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రజలు ఎక్కువ సొమ్ము నష్టపోయారు. డిజిటల్ పేమెంట్స్ విభాగంలో అధిక సంఖ్యలో మోసాలు జరిగితే, రుణ విభాగంలో అధిక మొత్తంలో మోసగాళ్లు నగదు కాజేశారు. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది. ఈ తరహా మోసాల వల్ల కోల్పోయిన మొత్తం గడిచిన రెండేళ్లలో రూ.155 కోట్ల నుంచి రూ.1,457 కోట్లకు పెరిగింది. గడిచిన రెండేళ్లలో మోసం జరిగిన తేదీకి, గుర్తించడానికి మధ్య చాలా సమయం పట్టింది." అని ఆర్‌బిఐ విశ్లేషించింది. ఆర్‌బిఐ వద్ద రూ.70 లక్షల కోట్లుఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాలెన్స్ షీట్ 11.08 శాతం పెరిగి రూ.70.47 కోట్ల నిల్వలు ఉన్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది. 2023 మార్చి నాటికి కేంద్ర బ్యాంకు వద్ద రూ.63.45 లక్షల కోట్ల బ్యాలెన్స్ షీటు ఉంది. 2024 మార్చితో ముగిసిన ఏడాదిలో ఆర్‌బిఐ నికర ఆదాయం రూ.2.11 లక్షల కోట్లుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.87,420 కోట్లుగా నమోదయ్యింది. గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ పెట్టుబడులు 13.90 శాతం, బంగారం (డిపాజిట్లు, తాకట్టు రూపంలో) 18.26 శాతం, రుణాలు, అడ్వాన్సులు 30.05 శాతం చొప్పున పెరిగాయి. దీనివల్ల బ్యాలెన్స్ షీట్‌లో ఆస్తుల విలువ అమాంతం పెరిగిందని ఆర్‌బిఐ తమ నివేదికలో వెల్లడించింది. అదే విధంగా కరెన్సీ నోట్ల జారీ 3.88 శాతం, డిపాజిట్లు 27శాతం, ఇతర అప్పులు 92.57 శాతం పెరిగాయని తెలిపింది. గతంలో ఎప్పుడూ లేనంతగా 2023-24కు గాను రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను కేంద్రానికి చెల్లించడానికి ఇటీవల ఆర్‌బిఐ బోర్డు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 2022-23లోని రూ.87,416 కోట్లు డివిడెండ్‌తో 140 శాతం అదనం. బ్యాలెన్స్ షీట్ పెరిగిన కారణంగా డివిడెండ్ మొత్తాన్ని పెంచినట్లు ఆర్‌బిఐ తన రిపోర్ట్‌లో వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు 26 శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరాయి. పదేళ్ల కంటే ఎక్కువ కాలం క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు ఆర్‌బిఐకి చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస (డిఇఎ) నిధికి బదిలీ చేస్తాయి.

# రూ.3200 కోట్ల నిధుల సమీకరణలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ రూ.3200 కోట్ల నిధులను సమీకరించాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం ప్రిఫరెన్షియల్ బేసిస్‌లో రూ.80.63 విలువ గల దాదాపు 39.68 కోట్ల ఈక్వీటీ షేర్‌లను జారీ చేయడానికి ఆ బ్యాంక్ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. ఇందుకోసం ఎల్‌ఐసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఆదిత్యా బిర్లా సన్ లైఫ్, బజాజ్ అలయంజ్, ఐసిఐసిఐ లంబార్డ్, ఎస్‌బిఐ జనరల్‌కు షేర్లను కేటాయించనుంది. ఆయా సంస్థలకు దాదాపు 39.68 కోట్ల షేర్లను జారీ చేయనుంది. 2024 మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.88 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.60 శాతానికి పరిమితమయ్యాయి.


సినీ వాయిస్ CINEMA

# కల్కి రన్ టైమ్ ఫిక్స్




ప్రభాస్ హీరోగా నటించిన సైన్స్ ఫిక్షన్, ఫ్యూచరిస్టిక్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ'. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె, దిశా పటానీ ఇతర పాత్రల్లో నటించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో అశ్వినీదత్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది. ఈ చిత్రంలో భైరవ పాత్రలో ప్రభాస్ నటిస్తున్నారు. ఇందులో బుజ్జి వాహనం చాలా ప్రత్యేకంగా ఉండనుంది. అయితే, కల్కి సినిమా రన్ టైమ్ గురించి నెట్టింట ఒక వార్త వైరల్ అవుతోంది. సుమారు 3.10 గంటలపాటు రన్ టైమ్ ఉందట. ప్రస్తుతం ఆ చిత్ర మేకర్స్ నుంచి ఎలాంటి అధికారికంగా ప్రకటన రాలేదు. ఇండిస్ట్రీ వర్గాల ప్రకారం ఖచ్చింతంగా 3 గంటలకు మాత్రం తగ్గకుండానే కల్కి రన్ టైమ్ ఉంటుందని సమాచారం.

## విజయ్ దేవరకొండకు జోడీగా భాగ్యశ్రీ బోర్సే



విజయ్ దేవరకొండ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం విశాఖపట్నంలో జరుగుతోంది. ఇందులో ప్రముఖ నటుడు సత్యదేవ్ ఒక కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో తొలుత శ్రీలీల కథానాయకురాలిగా ప్రకటించారు. ఆమె ప్రారంభ కార్యక్రమానికి హాజరైంది కూడా. తరువాత ఆమె ఈ సినిమా నుండి తప్పుకోగా, భాగ్యశ్రీ బోర్సేని కథానాయకురాలిగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఇంకొక కథానాయిక కూడా ఉందని, ఆమెని కూడా త్వరలోనే ఎంపిక చేస్తారని తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సే హిందీ సినిమా 'యారియాన్ 2' తో చిత్రపరిశ్రమలోకి అరంగేట్రం చేసింది. తెలుగులో దర్శకుడు హరీష్ శంకర్, రవి తేజతో చేస్తున్న 'మిస్టర్ బచ్చన్' సినిమాతో ఎంట్రీ ఇవ్వబోతోంది. ఈ సినిమా చిత్రీకరణ అయిపోయినట్టుగా సమాచారం, ఈ సినిమా విడుదలవకుండానే ఇప్పుడు విజయ్ దేవరకొండ సినిమాలో ఆమెకి ఛాన్స్ వచ్చింది. ఈ సినిమా కథ సముద్రం నేపథ్యంలో ఉంటుందనీ, అందుకే ఎక్కువ భాగం విశాఖపట్నంలో, ఇంకా శ్రీలంకలో చిత్రీకరణ జరుపుతారని అంటున్నారు.

# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రాలకు విశేష స్పందన లభించింది. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయకుడు విశ్వక్ సేన్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకోవడంతో కాదు, సినిమా పట్ల తమకున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ట్రైలర్ లో కొన్ని ఇబ్బందికర సంభాషణలు ఉన్నాయి కదా?విశ్వక్ సేన్: మా సినిమాలో కేవలం రెండు మూడు మాత్రమే అటువంటి సంభాషణలు ఉన్నాయి. అవి కూడా ట్రైలర్ కే పరిమితం. సినిమాలో మ్యూట్ చేయబడ్డాయి. అందుకే మా సినిమాకి సెన్సార్ వారు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. ట్రైలర్ లో కూడా ఆ సంభాషణలు ఎందుకు పెట్టామంటే.. ఆ పాత్రలలోని భావోద్వేగాలను ప్రేక్షకులకు నిజాయితీగా పరిచయం చేయడం కోసమే. నిజానికి నేను ఈ సినిమా చేస్తున్న సమయంలో.. ఇది యువతకి మాత్రమే నచ్చేలా ఉంటుంది అనుకున్నాను. కానీ మొత్తం సినిమా పూర్తయ్యి ఫైనల్ కాపీ చూసిన తరువాత.. నాకు ఈ సినిమా విలువ తెలిసింది. ఎక్కడా ఇబ్బందికర సన్నివేశాల ఉండవు. చిన్న పిల్లలతో కలిసి చూడొచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది కుటుంబ ప్రేక్షకుల సినిమా.నాగవంశీ: కొందరు ట్రైలర్ లోని కేవలం ఆ రెండు సంభాషణలను ఎందుకు పట్టించుకుంటున్నారో అర్థంకావడంలేదు. ఒక స్లమ్ కుర్రాడు ఎలా మాట్లాడతాడో దానిని నిజాయితీగా చూపించడం కోసం మాత్రమే అలాంటి డైలాగ్ లు పెట్టడం జరిగింది. సినిమాల పట్ల ఎంతో అవగాహన ఉన్న అన్నపూర్ణ సుప్రియ గారు ఫోన్ చేసి ట్రైలర్ బాగుంది అన్నారు. కథని, పాత్రలను ఫాలో అయితే.. అందులోని ఎమోషన్ మనకి అర్థమవుతుంది.'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమా ఎలా ఉండబోతుంది?విశ్వక్ సేన్: కమర్షియల్ అంశాలు ఉంటూనే కొత్తగా ఉంటుంది. తెలుగులో ఇదొక కొత్త ఫార్ములాతో వస్తున్న సినిమా. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చూశాక ఒక మంచి సినిమా చేశానని సంతృప్తి కలిగింది. నా కెరీర్ లో గుర్తుండిపోయే సినిమా అవుతుంది.నాగవంశీ: గోదావరి ప్రాంతానికి చెందిన లంకల రత్న అనే ఒక స్లమ్ కుర్రాడు.. రాజకీయాలను వాడుకొని ఎలా ఎదిగాడు అనేది ఈ సినిమా కథ. కమర్షియల్ అంశాలు ఉంటూనే.. ఎమోషనల్ గా కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుంది. లంకల రత్న పాత్ర అందరికీ నచ్చుతుంది.సినిమాలో గోదావరి యాసలో మాట్లాడారు కదా.. ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారు?విశ్వక్ సేన్: యాస విషయంలో నన్ను ఎవరూ వేలు పెట్టి చూపించకూడదు అని ముందే అనుకున్నాను. ఒకటికి పదిసార్లు జాగ్రత్తగా చూసుకొని సంభాషణలు చెప్పాను. యాస విషయంలో ఒక్క శాతం అనుమానం వచ్చినా.. దర్శకుడిని, దర్శక విభాగాన్ని అడిగి తెలుసుకునేవాడిని. నేను మిమ్మల్ని ఏమాత్రం నిరాశపరిచను. పాత్రకు పూర్తి న్యాయం చేశానని నమ్మకంగా ఉన్నాను. ఇప్పటిదాకా నేను చేసిన సినిమాలు ఒకెత్తయితే.. ఈ సినిమా ఒకెత్తు అనేలా ఉంటుంది.'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' కథ మీ దగ్గరకు ఎలా వచ్చింది?నాగవంశీ: మొదట కృష్ణ చైతన్య ఈ కథని వేరే హీరోతో అనుకున్నారు. కానీ ఏవో కారణాల వల్ల ఆ సినిమా ఆగిపోయింది. అప్పుడు చైతన్య వచ్చి త్రివిక్రమ్ గారిని కలిశారు. అలా త్రివిక్రమ్ గారు ఈ కథ వినమని నాకు చెప్పారు. కథ వినగానే చాలా నచ్చింది. వెంటనే సినిమా చేయాలి అనుకున్నాము.విశ్వక్ సేన్ నటన గురించి?నాగవంశీ: ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో విశ్వక్ సేన్ నటన ఒకెత్తయితే.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో నటన ఒకెత్తు. గత ఐదేళ్ళలో మీరు విశ్వక్ నటన చూసింది ట్రైలర్ మాత్రమే. ఈ సినిమాలో విశ్వక్ నటవిశ్వరూపం చూస్తారు. తన వయసుకి మించిన పాత్రలో అద్భుతంగా నటించాడు. సినిమా చూస్తున్నప్పుడు మీకు తెలియకుండానే లంకల రత్న పాత్రతో కలిసి ప్రయాణం చేస్తారు.'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'కి సీక్వెల్ ఉంటుందా?విశ్వక్ సేన్: ఈ సినిమాకి సీక్వెల్ ఉంటుంది. ఉంటే అందులోనూ నేనే నటిస్తాను.యువ శంకర్ రాజా గారి ఎంపిక ఎవరిది? సంగీతం ఎలా ఉండబోతుంది?నాగవంశీ: దర్శకుడు కృష్ణ చైతన్య ఎంపికనే. యువ శంకర్ రాజా స్వరపరిచిన పాటలు ఇప్పటికే విడుదలయ్యాయి. అందరి నుంచి మంచి స్పందన లభించింది. ఇక నేపథ్య సంగీతం అయితే అద్భుతంగా ఇచ్చారు. సినిమా చూసిన తరువాత మీరే ఈ విషయాన్ని చెబుతున్నారు.జూనియర్ ఎన్టీఆర్ తో మీ నటనను పోలుస్తున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటి?విశ్వక్ సేన్: జూనియర్ ఎన్టీఆర్ గారు అంటే నాకెంతో ఇష్టం. ఆయన నాకు స్ఫూర్తి. కానీ నటుడిగా నా ప్రత్యేకతను చాటుకోవడానికి ప్రయత్నిస్తుంటాను. ఎన్టీఆర్ గారు కూడా నన్ను విశ్వక్ సేన్ గానే ఎదిగితే చూడాలని అనుకుంటారు.


# లక్కీ భాస్కర్ కొత్త పోస్టర్ విడుదల

దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా పీరియాడికల్ ఫిల్మ్ 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఈ సినిమా కొత్త పోస్టర్‌ను కూడా మేకర్లు విడుదల చేశారు. '1980-90 కాలంలో నాటి బొంబాయి (ముంబై) నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుంది. ఓ సాధారణ బ్యాంకు క్యాషియర్ అయిన లక్కీ భాస్కర్ అసాధారణ ప్రయాణాన్ని ఆసక్తికరంగా చూపిస్తున్నాం. ఈ చిత్రం షఉటింగ్ చివరి దశకు చేరుకుంది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో ఈ సినిమాను విడుదల చేయనున్నాం' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం జీవీ ప్రకాష్‌కుమార్, కెమెరా నిమిష్ రవి.



క్రీడా వాయిస్

## మూడోరౌండ్‌కు సిన్నర్, మెద్వదేవ్




పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి 2వ సీడ్ సిన్నర్(ఇటలీ), 5వ సీడ్ మెద్వదేవ్(రష్యా) ప్రవేశించారు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీల్లో సిన్నర్ 6-4, 6-2, 6-4తో వరుససెట్లలో గాస్కెట్(ఫ్రాన్స్)ను ఓడించగా.. మెద్వదేవ్ 6-1, 5-0పాయింట్ల ఆధిక్యతలో ఉండగా.. ప్రత్యర్థి కెచ్మనోవిక్(క్రొయేషియా) గాయం కారణంగా టోర్నమెంట్‌నుంచి నిష్క్రమించాడు. మరో పోటీలో డిమిట్రోవ్(బల్గేరియా) 6-0,6-3, 6-4తో ఫరాంజసన్(హంగేరీ)పై సునాయాసంగా విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌ల్స్ మూడోరౌండ్‌లోకి రైబకినా(కజకిస్తాన్), సబలెంకా(రష్యా) ప్రవేశించారు. గురువారం జరిగిన 2వ రౌండ్ పోటీలో 4వ సీడ్ రైబకినా 6-3, 6-4తో రాస్(ఫ్రాన్స్)ను, సబలెంకా 6-2, 6-2తో ఉజ్జిమా(జపాన్)ను ఓడించారు. మరో పోటీల9 30వ సీడ్ ఎస్ట్రిమెస్కా(ఉక్రెయిన్) 6-2, 6-0తో వాంగ్(చైనా)ను చిత్తుచేయగా.. బడోసా(స్పెయిన్) 4-6, 6-1, 7-5తో పుటిన్సెవా(కజకిస్తాన్)ను ఓడించి మూడోరౌండ్‌కు చేరారు.

## ప్రపంచ నంబర్ వన్ ను ఓడించిన ప్రజ్ఞానంద



నార్వే చెస్ టోర్నమెంట్‌లో దిమ్మతిరిగే విజయంఓస్లో : నార్వే చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆటగాడు ఆర్ ప్రజ్ఞానానంద ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించాడు. ఈ టోర్నీ మూడో రౌండ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ కి దిమ్మతిరిగే విజయం దక్కింది. క్లాసికల్ ఫార్మాట్‌లో ప్రజ్ఞానంద తన కెరీర్‌లో తొలిసారి కార్ల్‌సన్‌ను ఓడించాడు.ర్యాపిడ్/ఎగ్జిబిషన్ గేమ్‌లలో చాలా సార్లు కార్ల్‌సెన్‌ను ఓడించిన 18 ఏళ్ల భారతీయుడు ఈ టోర్నీలో మూడు రౌండ్ల తర్వాత ప్రజ్ఞానంద 5.5 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచాడు. మొదటి స్థానంలో ఉన్న కార్ల్‌సన్ రేసును ప్రారంభించిన తరువాత ఐదో స్థానానికి పడిపోయాడు. అంతకుముందు ప్రజ్ఞానానంద రెండో రౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ డింగ్ లిరాన్ చేతిలో ఓడిపోయాడు. ఇదిలా ఉండగా నార్వే చెస్ మహిళల విభాగంలో ప్రజ్ఞానానంద సోదరి వైశాలి 5.5 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది.


# బ్యాటర్లు, బౌలర్లు రాణిస్తేనే..



రేపు బంగ్లాదేశ్‌తో ఏకైక వార్మప్ మ్యాచ్

న్యూయార్క్: అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరిగే టి20 ప్రపంచకప్ గ్రూప్-ఎ నుంచి టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ గ్రూప్‌లో ఉన్న బలమైన మరో జట్టు ఏదైనా ఉందంటే అది పాకిస్తాన్ ఒక్కటి మాత్రమే. గ్రూప్-ఎలో భారత్, పాకిస్తాన్‌తోపాటు కెనడా, ఐర్లాండ్, ఆతిథ్య అమెరికా జట్లు ఉన్నాయి. దీంతో ఈ గ్రూప్ నుంచి భారత్ సూపర్-8కు చేరడం ఖాయం. ఈసారి టి20 ప్రపంచకప్ టైటిల్‌కోసం మొత్తం 20 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఒక్కో గ్రూప్‌లో ఐదేసి జట్లు చొప్పున మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశ ముగిసిన తర్వాత ప్రతి గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన రెండు జట్లు అంటే.. మొత్తం ఎనిమిది జట్లు సూపర్-8కు చేరనున్నాయి. సూపర్-8కు చేరిన ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఆ గ్రూప్‌లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. మూడు మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచి రెండు జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. జూన్-2న అమెరికా, కెనడా జట్ల మధ్య డెల్టాస్ స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఉదయం 6.00గం౹ఎలకు జరగనుంది. ఇక భారత్ జూన్ 5న ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నీకి ముందు టీమిండియా బంగ్లాదేశ్‌తో ఏకైక వార్మప్ మ్యాచ్‌ను ఆడనుంది. ఐపిఎల్ ముగియడం తో టీమిండియా ఆటగాళ్లంతా ఇప్పటికే న్యూయార్క్ చేరుకున్నారు.టాపర్‌గా టీమిండియా టి20 ప్రపంచకప్‌కుఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది. ఐసిసి గురువారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా 264 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. దీంతో రోహిత్ సేన నెంబర్ వన్ హోదాతో వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. ఆస్ట్రేలియా(257పాయింట్లు), ఇంగ్లండ్ (254 పాయింట్లు) రెండు, మూడు ర్యాంకుల్లో ఉన్నాయి. ఈ టోర్నీకి ఆతిథ్యమిస్తున్న వెస్టిండీస్ ఏకంగా నాలుగోస్థానానికి ఎగబాకింది. దక్షిణాఫ్రికాపై 3-0తో సిరీస్ నెగ్గడంతో విండీస్ జట్టు (252 పాయింట్లతో) తన ర్యాంకును మెరుగుపరచుకుంది. న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా వరుసగా 5, 6, 7 స్థానాల్లో నిలిచాయి.భారత్-పాక్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు%ొ%న్యూయార్క్ వేదికగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు పొంచి ఉన్నట్లు సమాచారం. మూడువారాల క్రితమే ట్రినిడాడ్ అండ్ టొబాగో (వెస్టిండీస్‌లో ఓ దీవి) ప్రధాని సైతం ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేయగా తాజాగా భారత్-పాక్ పోరుకు ముప్పు తలపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓ ఉగ్రవాద ముఠా ఆన్‌లైన్ వేదికగా 'మీరు మ్యాచ్‌ల కోసం వేచి చూస్తున్నారు. మేము మీ కోసమే ఎదురుచూస్తున్నాం' అని ఓ వ్యక్తి ఆయుధాలు ధరించి ఉన్న ఫొటోను షేర్ చేసింది. అదే ఫొటోలో 'నసావు స్టేడియం.. 09/06/2024' అని కూడా ఉండటం ఆందోళనకు దారితీసింది. జూన్ 9న ఇదే స్టేడియంలో భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య టి20 ప్రపంచకప్ లీగ్ మ్యాచ్ జరగనుంది.కట్టుదిట్ట భద్రతా ఏర్పాట్లుభారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు వార్తల నేపథ్యంలో న్యూయార్క్ గవర్నర్ ఆఫీస్ స్పందించింది. ప్రజా భద్రతకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రశాంతంగా మ్యాచ్‌లను నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసు కున్నట్లు వెల్లడించింది. "న్యూయార్క్ స్టేట్ పోలీస్‌కు ఇప్పటికే అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చాం. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి భద్రతను కట్టుదిట్టం చేయాలని చెప్పాం. ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం. వరల్డ్ కప్ మ్యాచ్‌లను అందరూ ఆస్వాదించేలా నిర్వహించేం దుకు కట్టుబడి ఉన్నాం" అని న్యూయార్క్ గవర్నర్ కాతీ హౌచల్ వెల్లడించారు.

# క్వార్టర్స్‌లో ఓడిన భారతజట్లు



ఛెంగ్డు(చైనా) : థామస్, ఉబెర్ కప్‌లో భారత జట్లు పరాజయాన్ని చవిచూసాయి. గురువారం జరిగిన థామస్‌కప్ క్వార్టర్‌ఫైనల్లో భారత పురుషుల జట్టు 3-1తదో చైనా చేతిలో ఓటమిపాలవ్వగా.. ఉబెర్ కప్‌లో మహిళల జట్టు 3-0తో జపాన్ చేతిలో చిత్తుగా ఓడింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన పురుషుల జట్టు రెండో సింగిల్స్‌లో లక్ష్యసేన్ 13-21, 21-8, 21-14తో లీ-షి-ఫెంగ్‌ను చిత్తుచేసి భారత్‌కు 1-2 ఆధిక్యతలో నిలిచాడు. తొలి సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణరు 21-15, 11-21, 14-21తో హొరాహొరీ పోరులో షి-యు-కి చేతిలో ఓడాడు. ఇక టాప్‌సీడ్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ జంట 15-21, 21-11, 12-21తో అనూహ్యంగా ఓటమిపాలయ్యారు. దీంతో స్కోర్ 1-1తో సమమైంది. రెండో పురుషుల డబుల్స్‌లో ధృవ్ కపిల-సాయి ప్రతీక్ జంట 10-21, 10-21తో చైనా ఝుట్లర్ల చేతిలో ఓటమితో భారత్ ఓటమి ఖాయమైంది.ఉబెర్‌కప్‌లోనూ నిరాశే..ఉబెర్ కప్‌లో మహిళల జట్టుకూ నిరాశ తప్పలేదు. తొలి సింగిల్స్‌లో అస్మిత చాలీహా 10-21, 22-20, 15-21తో ఒహొరీ చేతిలో ఓటమిపాలైంది. డబుల్స్‌లో ప్రియ-మిశ్రా జోడీ 8-21, 9-21తో, రెండో సింగిల్స్‌లో ఇషారాణి 15-21, 12-21తో మహిళల జట్టు ఓటమిపాలైంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైమ్ వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com